కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 22, జనవరి 2025 | 16 పేజీలు


## నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**ఇందిరా మహిళా శక్తి చీరల కోసం 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్**

**ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 500 కోట్ల బకాయిలు విడుదల**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: సిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్వయం సహాయ క సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొకరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ అందజే సినట్లు..

16లో..

## ఛత్తీస్‌గఢ్ ఒరిస్సా సరిహద్దుల భారీ ఎన్‌కౌంటర్..

# 27 మంది నక్సల్స్ మృతి..



2 లో..

**మృతుల్లో కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు..**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

**నక్సలిజం చివరి దశలో ఉంది.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**

**భద్రతా బలగాలకు అభినందనలు : ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దండకారణ్యాలలో సుమారు గత సంవత్సర కాలంగా, నక్సలైట్ల ఏరివేత కార్యక్రమం ఎన్‌కౌంటర్‌ల రూపంలో నిత్యం ఎదో ఒక చోట కొనసాగుతూనే ఉంది. 2020 కరోనా సమయం నుండి 2024 వరకు ఎక్కడ కూడా కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలు మావోయిస్టుల జోలికి వెళ్లకుండా, నాలుగు సంవత్సరాల పాటు అజ్ఞాతంలో ఉన్న ఐదు రాష్ట్రాల మావోయిస్టు ప్రముఖ నేతల వివరాలు సేకరించి, వారు జనజీవన స్రవంతిలో కలవడానికి, వారి కుటుంబాలపై ఒత్తిడిని తీసుకువచ్చి, ఆ కుటుంబాలు కొరియర్ వ్యవస్థ ద్వారా దండాకరణ్యంలో ఉన్న మావోయిస్టులతో అవకాశం దొరికినప్పుడు మధ్యవర్తుల ద్వారా మాట్లాడిన టెలిఫోన్ ట్యాపింగ్‌ల వల్ల దండకారణ్యంలో దళాల కదలిక వల్ల పోలీసుల కొరియర్ వ్యవస్థ వల్ల మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల ఎత్తులకు పోలీసు అధికార యంత్రాంగం పైఎత్తులు వేస్తూ, వారిని వెంటాడుతూ, వేటాడుతూ ఐదు రాష్ట్రాల పోలీస్..

2 లో..

## భూముల ధరలకు రెక్కలు



**నిర్ణేతలు ఎవరు..?**

**పేదవాడి కలల సౌధం కల్లేనా...?**

**నెరవేరని సామాన్యుడి సొంతింటి కల**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: భూముల ధరలకు రెక్కలొచ్చాయి. పేద, మధ్య తరగతి ప్రజల కల,కల గానే మిగిలిపోతుంది.. ఒక మనిషికి కనీస అవసరాలైన తిండి,గుడ్డ,గూడు వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సి ఉంటుంది..కానీ నేటి పరిస్థితులు కరీంనగర్ జిల్లాలో చూస్తుంటే ప్రజలు గూడు కోసం స్థలం కొనుగోలు చేసే పరిస్థితులు లేకుండా పోయింది.అసలు ఈ ధరలు పెంచుతుంది,నిర్ణయిస్తుంది ఎవరు..ఎవరి కనుసన్నల్లో ఈ తతంగం అంతా నడుస్తుంది. ఒక మాఫీయా లాగా తయారై ధరలు వారికి నచ్చిన చోట ఎక్కువగా నిర్ణయిస్తూ భూమి కొనుగోలు చేసే వారికి చుక్కలు చూపిస్తున్నట్లు విమర్శలు.. లేకపోలేదు....

## పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి



2 లో..

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు**

**దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహాలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు**

**గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే**

**గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిలతో..

# ఛత్తీస్‌గఢ్ ఒరిస్సా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్.. 27 మంది నక్సల్స్ మృతి..








స్పెషల్ పార్టీ బలగాలు మావోయిస్టులను సంవత్సర కాలంగా వారి డెన్నులను గుర్తిస్తూ, కూకటివేళ్లతో పెకులిస్తూ, ఎదురుకాల్పుల్లో ఇప్పటికి వందలాది మంది మావోయిస్టు అగ్రనేతలతో సహా పలువురు హతమయ్యారు. అందులో భాగంగానే ఈ నెల 21వ తేది ఉదయం నుండి చత్తీస్‌ఘడ్, ఒరిస్సా సరిహద్దుల్లో పోలీస్ భద్రత బలగాలు డిఆర్జి, బస్తర్ ఫైటర్స్, సిఆర్‌పిఎఫ్, స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలు పెద్ద ఎత్తున కుంబింగ్ కొనసాగిస్తుండగా, గరియాబంద్, నవ్‌పాడ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన 36గంటల పాటు జరిగిన ఎదురుకాల్పుల్లో 27మంది నక్సలైట్లు మృతి చెందినట్లు పోలీస్ అధికార వర్గాలు ధృవీకరిస్తున్నాయి. అందులో ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఈ ఎదరుకాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు జయరాం అలియాస్ చలపతి ఎన్‌కౌంటర్‌లో హతం కాగా, రాష్ట్ర కమిటీ సభ్యుడు వరంగల్ జిల్లాకు చెందిన మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్, సిద్దిపేట జిల్లా కోహెడకు చెందిన కట్టరాంచంద్ర రెడ్డి అలియాస్ వికల్ప్, నల్గొండ జిల్లా చందూర్ మండలం పుల్లెంల గ్రామానికి చెందిన మావోయిస్టు నేతతో పాటు జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు రాయపూర్ రేంజ్ ఐజి అమరేష్, బస్తర్ ఐజి పి సుందర్‌రాజన్, గరియాబంద్ జిల్లా ఎస్పి నిఖిల్ రహేజా, డిఆర్జి, ఎస్‌వోజి అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు 27మంది మావోయిస్టుల మృతదేహాలను, సంఘటన స్థలంలో నుండి ఒక ఎకె 47, రెండు ఎస్సాలార్లు, ఇన్సాఫ్‌లతో పాటు ఆధునాతన ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని, సాహిత్యాలను స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన మావోయిస్టు వివరాలను భద్రత బలగాల ఉన్నతాధికారులు గుర్తించడంలో నిమగ్నమై ఉన్నారు. పూర్తి వివరాలు అందవల్సి ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. వరుస ఎన్‌కౌంటర్‌లతో జనవరి నెల 20 రోజులలో మావోయిస్టు పార్టీ 10సంవత్సరాల కాలంలో జరనంత నష్టం ఈ 21రోజుల వ్యవధిలో జరిగిపోయింది. చత్తీస్‌ఘడ్, ఒరిస్సా దండకారణ్య ప్రాంతంలో స్పెషల్ పార్టీ బలగాలు ప్రాణాలకు తెగించి ఇంక ముందుకు దూసుకుపోతున్నట్లు దండకారణ్యంలోని

ఆదివాసీ గుడాల ప్రజలు వెల్లడిస్తున్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు చలపతిపై కోటి రూపాయలు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణపై 50 లక్షల రివారు ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మృతి చెందిన

మావోయిస్టుల మృతదేహాలను గుర్తించేందుకు పోలీసులు అదేపనిలో ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రత సిబ్బందికి చెందిన ఒక పోలీస్ తీవ్ర గాయాలపాలైనట్లు వెల్లడించారు. పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వెల్లడిస్తామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

### నక్సలిజం చివరి దశలో ఉంది.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రత బలగాలు ప్రాణాలకు తెగించి, మావోయిస్టులను ఎరివేతపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మంగళవారం భద్ర బలగాల సిబ్బందిపై ప్రశంసవర్షం కురిపించారు. దేశంలో అభివృద్ధికి ప్రజాస్వామ్య మనుగడకు ఆటంకంగా మారిన మావోయిస్టు పార్టీ (నక్సలిజం) కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి సహకారంతో అపరేషన్ కగార్ పేరుతో ఆ పార్టీ కొన ఊపిరితో చివరి దశకు చేరుకుందని అమిత్‌షా వెల్లడించారు. దేశంలో నక్సల్స్ ఫ్రీ భారత్ నిర్మాణంలో పోలీస్ బలగాలు మరో పెద్ద విజయం సాదించాయన్నారు. నక్సలిజానికి మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ఇది మరో బలమైన ఎదురుదెబ్బ అని ఆయన అన్నారు. చత్తీస్‌ఘడ్, ఒడిస్సా సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల బలగాలు సమిష్టి కృషి వల్లనే నక్సలిజం చివరి దశకు చేరుకుందని, సోషల్ మీడియా మాధ్యమాలలో కేం ద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ట్విట్ చేసారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తు నువ్ విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి ఉత్తం తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు ,బి ఎస్ లత ,గౌతమ్ రెడ్డి ఆర్డీవో మధు సుదన్ ,డి.ఆర్. డి. ఓ. రఘు వరుణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భూముల ధరలకు రెక్కలు

మొదటి పేజి తరువాయి..

### అమాంతం పెరిగిన భూమి ధరలు:

పేద, మధ్యతరగతి ప్రజలు నివాసం కోసం ఒక గుంట భూమి కొనుకునే పరిస్థితులు కరీంనగర్ జిల్లాలో కనిపించడం లేదు. ఒక గుంట భూమి కరీంనగర్ జిల్లా కేంద్రంలో 60లక్షలు రూపాయలు పలుకుతుంది..అంటే ఒక గజం ధర 49586/ పై మాటే. ఇక జిల్లా కేంద్రంలో పరిస్థితులు ఇలా కొనసాగితే కరీంనగర్ జిల్లా కేంద్రానికి చుట్టూ పక్కల ఉన్న ప్రాంతాల్లో గజానికి 35000/ రూపాయల పైచిలుకు పైగా ధర చెప్తున్నారు..ఇక గ్రామీణ ప్రాంతాలలో అయితే గజానికీ రూ 25000/ పైచిలుకు పైగా ధర పలుకుతుంది. ఇలా ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుతూ ఒక మాఫీయా కొనసాగిస్తున్నారు...ఒక గుంట వ్యవసాయేతర భూమి కొనుగోలు చేయడం కంటే ఒక ఎకరం వ్యవసాయ భూమి కొనడమే జిల్లాలో చౌక అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

### ప్రభుత్వ మార్కెట్ ధర ఎంత:

ప్రభుత్వ కమిటీ 29012022 లో నిర్ణయించిన మార్కెట్ వాల్యూ మేరకు వ్యవసాయేతర(నివాసానికి) భూమి ఒక గజానికి జిల్లాలో అత్యధికంగా రూ. 37400/ ఉండగా, గుంటకు 45లక్షలు ఉంటుంది.. మరి ఈ ధర ప్రకారం భూమి అమ్మకాలు, కొనుగోలులు జరగడం లేదు..ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్ముతున్నారు...

భూములు కొనుగోలు సమయంలో వచ్చి సబ్ రిజిస్ట్రార్ ముందు ఎంతకూ కొన్నారో తెలిపే సమయంలో కొనుగోలు దారులు ప్రభుత్వ మార్కెట్ వాల్యూ మేరకు కొన్నట్లు చెపుతున్నట్లు సమాచారం..

భూముల ధరలపై ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ వాల్యూ మేరకు అమ్మకాలు జరగక పోయినా అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు...

పెరిగిన,పెంచుతున్న ధరలను అదుపు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి. అడ్డగోలుగా పెంచుతున్న ధరల విషయంలో ఇప్పటికైనా ఒక కమిటీ వేసి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు....

# ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునికి సన్మానం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నలుమాచు ప్రభాకర్‌ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని సత్యసాయి సేవా మందిరంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గజమాల వేసి, శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. సంఘ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నత దృష్టికి తీసుకు రావాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని, కమాన్‌పూర్, రామగిరి మండలాల నుంచి వచ్చిన సంఘ బాధ్యులను సన్మానించారు. ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు వెనిశెట్టి నటరాజు, బల్లు చంద్రప్రకాష్ గుప్తా, అల్లంకి లచ్చయ్య, చిటుమల్ల కిషోర్, యాద వెంకట రమణ, గుండ రమేష్, శ్రీనివాస్, కేశెట్టి శ్రీరాములు, కోలేటి బాపన్న, రావికంటి గుండయ్య, గుండ శ్రీనివాస్, దొంతుల సురేష్, గజవాడ అశోక్, వెంకన్న తదితరులున్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొనరావుపేట ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామ్ సూరత్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలకు ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో బాలికలు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ప్రవేశం వయస్సు 10 నుంచి 13 సంవత్సరాల వరకు బాల బాలికలు అర్హులని, వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ సర్వే ప్రకారం జాబితాలు ఏవి ?

**చిగురుమామిడి గ్రామసభలో భగ్గుమన్న ప్రజలు**

**అనర్హులను లబ్దిదారులుగా జాబితాలో ఎలా వెల్లడిస్తారు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం రోజున జరిగిన గ్రామసభలో ప్రజలు భగ్గుమన్నారు. సుందరగిరి, చిగురు మామిడి, రేకొండ, ఇందుర్తి గ్రామాల్లో జరిగిన గ్రామసభలో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు సంబంధించిన లబ్ది దారుల ముసాయిదా జాబితా అని చదివి వినిపించారు. జాబితాలో అధికారులు చదివిన పేర్లు తమకు ఇష్టం వచ్చిన రీతిలో లబ్దిదారులను ఎలా ఎంపిక చేశారని, ఎవరు చెబితే జాబితా సిద్ధం చేశారని, కోట్లాది రూపాయలు ఆస్తులు కలిగిన వారిని ఎలా ఎంపిక చేస్తారని, కాంగ్రేస్ పార్టీ వాళ్ళకే పథకాలా అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఏ ప్రాతిపదికన అర్హుల జాబితా సిద్దం చేశారో తెలియపరచాలని రేకొండ గ్రామంలో గ్రామస్థులు సభలో అధికారులను నిలదీశారు. వందలాది మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదిరిచూస్తున్నామని, అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఏ విధంగా ఇస్తారని సుందరగిరి గ్రామంలో అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అనర్హులను లబ్దిదారులుగా ఎలా గుర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవటానికి ఖాళీ భూమి లేనివాళ్ళ పేర్లు జాబితాలో ఉన్నాయని, నిర్మించుకోవటానికి ఖాళీ భూమి సిద్దంగా ఉన్న వాళ్ళ పేర్లు జాబితాలో లేవని ఆందోళన చెందారు. మొత్తానికి రేషన్ కార్డుల జాబితాలో మాత్రం తమ పేర్లు చాలా వరకు రాలేదని నాలుగు గ్రామాల్లోని ప్రజలు అంటున్నారు. ఏ ప్రామాణికం ద్వారా రేషన్ కార్డుల జాబితా సిద్ధం చేశారో అధికారులు తెలపాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం చేయించిన సర్వేను తుంగలోకి తొక్కిన అధికారులను నిలదీయడంతో అన్ని గ్రామాల్లో గ్రామసభ సజావుగా జరగకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## నేరాలు-దారుణాలు

### గుర్తుతెలియని మృతదేహం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ శివారులోని జడ పరుశురాములు యొక్క వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తి యొక్క మృతదేహం ఉందని ఈనెల 21వ తేదీ మంగళవారం రోజున ఎస్సై సందీప్ తెలిపారు. మృతుని ఆచూకీ తెలియాల్సి ఉందని తెలిసినవారు ఎస్సై కొడిమ్యాల 8712656831, సిఐ మల్యాల 8712656818 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

### ప్రమాదవశాత్తు బావిలో పడిన వ్యక్తి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ కు చెందిన ఈదుల రామయ్య తండ్రి పేరు ఎర్రయ్య 86 సంవత్సరాలు గల వ్యక్తి జాబితాపూర్ గ్రామం అను వ్యక్తి సోమవారం రోజున ఉదయం సుమారు 9 గంటల సమయంలో తన ఇంటి ముందున్న వ్యవసాయ బావి దగ్గర గల కరెంటు మోటార్ వద్ద ప్లేట్ కడిగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి చనిపోయాడని అతని తమ్ముడు ఈదుల లింగయ్య 66 సంవత్సరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ కేసు నమోదు చేయడం జరిగింది దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియనున్నాయి.

### ఉద్యోగం రాలేదని మనస్థాపంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ యువకుడు మృతి

ముత్తారం, ప్రభాతవార్త:

ఉద్యోగం రాలేదని మనస్థాపంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల సమ్మయ్య కుమారుడు కూరాకుల సాయి కుమార్ (22) అనే యువకుడు ఈ నెల 16న పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సాయి కుమార్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించి ఈ సోమవారం రాత్రి మృతి చెందాడు. డిగ్రీ వరకు చదువుకున్న సాయి కుమార్ ఆర్మీ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రయత్నించాడని, గత మూడు సంవత్సరాల నుంచి ప్రయత్నిస్తున్నప్పటికీ ఉద్యోగం రాక మనస్థాపానికి గురయ్యాడని, ఈ నెల 16న తామందరం ఇంట్లో భోజనాలు చేసి పడుకోగా, సాయి కుమార్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చాక తాను ఉద్యోగం రాలేదని మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించానని కుటుంబ సభ్యులకు తెలిపాడని, దీంతో హైదరాబాద్‌కు చికిత్స కోసం తరలించగా, అప్పటి నుంచి చికిత్స పొందుతున్న సాయి కుమార్ పరిస్థితి విషమించి మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు మృతుని తండ్రి కురాకుల సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

## అర్హులైన వారికి పథకాలు అందుతాయి

జెడ్పి సీఈఓ నరేందర్.

ఓదెల ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందుతాయని మండల ప్రత్యేక అధికారి జెడ్పి సీఈవో నరేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో కొమురె, భీమరపల్లి, రూప్ నారాయణపేట, బాయమ్మపల్లి, ఉప్పరపల్లి ,గుండ్లపల్లి గ్రామాలలో ప్రభుత్వం నాలుగు పథకాల అమలకు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించగా భీమరపల్లి గ్రామ సభలో జెడ్పి సీఈవో నరేందర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయని వారన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకాలలో పేర్లు రానివారు అర్హత ఉంటే అప్లికేషన్ పెట్టుకోవాలని అదేవిధంగా ఏమన్నా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలలో తెలుపాలని వారన్నారు పలు గ్రామ సభలలో తహసిల్దార్ బి యాకన్న, ఎంపీడీవో జీ తిరుపతి, ఏవో బి భాస్కర్, తోపాటు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీ ఓ షబ్బీర్ పాష వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరెపల్లి, తారుపల్లి, పెగడపల్లి ,పందిళ్ళ, ఆశన్న పల్లి ,కిష్టంపేట, ఇదిలాపూర్ ,కూనారం, గ్రామాల్లో ఈనెల 26న ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే నాలుగు పథకాలపై గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ మాల, ఇరిగేషన్ డిఈ రవి ,తాసిల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహన్ చారి,మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామాల్లో గ్రామ సభలో పాల్గొన్నారు. నాలుగు పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించగా అర్హులైన మాకు కాకుండా అనర్హుల పేర్లు ఉండడంతో అధికారులను నిలదీశారు. పేర్లు రాని లబ్ధిదారులు గ్రామపంచాయతీ లో మళ్ళీ దరఖాస్తు లు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ మాల మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రాని లబ్ధిదారులు మళ్లీ గ్రామపంచాయతీలో అప్లై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున. ఎస్సై వెంకటేష్, ఎంపీఓ కిరణ్ యాదవ్. డిప్యూటీ తాసిల్దార్ శంకర్, ఏపీవో మంజుల, ఏపీఎం కనకయ్య,ఆయా శాఖ అధికారులు నాయకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

ప్రభాతవార్త ఎలిగేడు:



ప్రభుత్వం మహిళా సంఘాలకు వ్యాపారం కోసం ఇస్తున్న రుణాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని పెద్ద పెల్లి డి పి ఎం లు నాగేశ్వరరావు రజనీలు అన్నారు మంగళవారం ఎలిగేడు ఎస్బిఐ మేనేజర్ తో ఆర్థిక అభివృద్ధిపై చర్చించి స్వయం సంఘాల ద్వారా లోన్లు తీసుకొని వ్యాపారం నిర్వహిస్తున్న వారి షాపులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు వీరి వెంట ఏపిఎం సుధాకర్ సీసీలు జ్యోతి మల్లేశములతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

ప్రభాతవార్త ఎలిగేడు:



జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతాయని మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్ కుమార్ ఎంపీడీవో భాస్కరరావు తహసిల్దార్ బషీరుద్దీన్లు తెలిపారు మంగళవారం ఎలిగేడు మండలంలోని బురహాన్ మియాపేట లాల పల్లె లోకపేట నారాయణ పల్లి గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హులను గుర్తించేందుకు గ్రామసభలను నిర్వహించారు గ్రామసభల్లో రేషన్ కార్డుల మంజూరు జాబితాను చదివి వినిపించారు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల వివరాలు రైతు కూలీలకు 12000 ఇచ్చే భరోసా లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరీఫ్ హుస్సేన్ డిటి కిరణ్ లతో పాటు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన ఎస్సై సిహెచ్.సనత్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జూలపల్లి గ్రామానికి చెందిన అందుర్తి సందీప్ అనే వ్యక్తి ఒక్క ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి మంగళవారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేశారు.ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది.

## రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలి

బీర్పూర్ ఏఎస్ఐ రవీందర్:



ప్రభాతవార్త బీర్పూర్. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామంలో ఏ ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలని ప్రజలకు యువకులకు తెలియజేశారు. ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు మండల పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాల గురించి వివరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అతివేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ ను ఉపయోగించకూడదని అత్యవసర కాలు వస్తే ప్రక్కన వెహికల్ ఆపి మాట్లాడుకోవాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి వల్ల తమ ప్రమాదంలో పడటమే కాకుండా ఎదురుంగా వచ్చే వాహన దారులను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు.

# వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలపై వార్డు సభలు నిర్వహించుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న వార్డు సభలను కలెక్టర్ పరిశిలించి, ఇందిరమ్మ ఇళ్ల జాబితా, ప్రజాపాలన కొత్త రేషన్ కార్డుల జాబితాలు వార్డు ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు చేసుకొని వారు ఆందోళన చెందకుండా ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే వార్డు సభలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులంతా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా సభలో పెట్టడం జరిగిందన్నారు. ఈ వార్డు, గ్రామ సభల్లో ఆమోదం అర్హత పొందిన వారికి ఈ పథకాలను వర్తింపజేస్తామన్నారు. లిస్టులో పేరు రాని వారు ఆందోళన చెందవద్దని, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుల, రైతు భరోసా, ఆత్మీయ భరోసాల పథకాలను ఈ సభల్లో దరకాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బట్టు తిరుపతి, ఆర్డీఓ జీవాకర్, కౌన్సిలర్లు, డిప్యూటీ ఈఈ, మేనేజర్, వార్డు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## దమ్మన్నపేట్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్

మేడిపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలపై గ్రామ సభలు నిర్వహిస్తుండగా, మండలంలోని దమ్మన్నపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలను కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామ సభల ద్వారా దరఖాస్తులు తీసుకోవాలన్నారు. గ్రామ సభలలో 4పథకాలకు ఎంపిక చేయబడిన అర్హుల జాబితాను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని, అధికారులంతా క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకాన్ని వర్తింపజేయాలని సూచించారు. ఈ కార యక్రమంలో ఆర్డీఓ జివాకర్, తహశీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో ప్రజా పాలన వార్డు సభలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారుజగిత్యాల మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డులో ప్రజాపాలన వార్డు సభలో పాల్గొని అప్లికేషన్ పెట్టుకోవడానికి వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడారు అనంతరం అధికారులతో మాట్లాడి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారికి రిసీవ్డ్ కాపీ ఇవ్వాలని సూచించారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ...మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లక్ష్యంగత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా లబ్ధిదారులకు చేకూర్చలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి అందరికీ రేషన్ కార్డ్ కల్పిస్తామని అన్నారురేషన్ కార్డ్ జాబితాలో పేరు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అందరికీ ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డ్ కల్పిస్తామని అన్నారునూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి సంవత్సర కాలం నుండి మహిళల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్టంలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారునూతన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తుంది ఇలాంటి కార్యక్రమం ఏ రాష్టంలో లేదు కేవలం తెలంగాణ రాష్టం మాత్రమే ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ గ్రిహిణీలకు ప్రభుత్వం కలిపిస్తుంది అని అన్నారు19వ వార్డులో నివసిస్తున్న వారంతా నిరుపేద కుటుంబాలు రోజువారి కూలీ దారులు నిరుపేద కుటుంబాలు వారి సంక్షేమమే ధ్యేయంగా 200 యూనిట్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ కల్పిస్తుంది బహుశా 19వ వార్డులో 90 కుటుంబాలు వివిధ విద్యుత్ పొందుతున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇల్లుకు అర్హులైన వారందరికీ ఇల్లు కల్పించే విదంగా చూడాలని అధికారులకు సూచించారు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పూర్తిచేసే విధంగా కృషి చేస్తానని అన్నార ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ బండ శంకర్ గారు కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్ గారు కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తోట నరేష్ అద్నాన్ తదితర నాయకులు పాల్గొన్నారు

## "వార్త" జాతీయ దినపత్రిక క్యాలేండర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రముఖ "వార్త" జాతీయ దినపత్రిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం -2025క్యాలేండర్‌ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మెట్‌పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల ఆర్డీఓ జివాకర్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నరి ్సంగరావులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి, స్థానిక రిపోర్టర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం వార్త దినపత్రిక క్యాలేండర్‌కు మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, కోరుట్ల సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌లు ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, వార్త కోరుట్ల ఆర్సీ ఇంచార్జి రాజేంద్రప్రసాద్, రిపోర్టర్లు రాచర్ల విజయ్, బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, నాగేశ్వర వరప్రసాద్, చింతకింది లక్ష్మీపతి, అందె అశోక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం అయ్యాయి. ఇక నుంచి భక్తులు నేరుగా ఆలయంలో జరిగే వివరాలను ప్రజలు తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు. వసతి గదులను ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఆలయ అధికారులు ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించారు. మీ సేవ ద్వారా ఆలయంలో జరిగే అన్ని వివరాలు వసతి గదులు బుక్ చేసుకోవచ్చు. రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయాలైన బద్ధి పోచమ్మ, బీమేశ్వర ఆలయంలో జరిగే దర్శనాలను ఈ టికెట్ ద్వారా బుక్ చేసుకునే అవకాశాన్ని వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. ఆన్‌లైన్ విధానం ద్వారా భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించే అవకాశాన్ని ఆలయ అధికారులు భక్తులకు కల్పించారు.

## కొనసాగుతున్న గ్రామసభలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలంలో ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలు మండలంలో ప్రారంభమైయ్యాయి. మంగళవారం రుద్రంగి మండలం గైదిగుట్టతండా, వీరునితండా గ్రామపంచాయతీల్లో తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి రాష్ట ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్కార్డులు నాలుగు పథకాలకు ప్రజలకు వివరించి దరఖాస్తులను స్వీకరించారు. రుద్రంగి మండలం గైదిగుట్టతండా గ్రామంలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జారీ లిస్టులో పేరు లేదని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో కూడా ఇండ్లు ఉన్నవాళ్లనే ఎంపిక చేశారని పలువురు గ్రామస్తులు వాపోయారు. పూర్తి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీ యభరోసా, కొత్త రేషన్కార్డులు ఇస్తామని ఎంపిడీఓ నటరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, ఎఓ ప్రియదర్శి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మహాసభ పోస్టర్‌లు ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త

బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికు హకులు, సంక్షేమ పథకాల అమలు కొరకు బీడీ కార్మిక ప్రదర్శన కార్మిక క్షేత్రం కోరుట్లలో ఈ నెల 30న బీడీ వర్కర్ ఫెడరేషన్ రాష్ట మహాసభ పోస్టర్‌లను ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు కోరుట్ల డివిజన్‌లో నిర్వహిస్తున్నందున అన్ని మండలాల కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కుల శాంత, చెన్న విశ్వనాథం, మునుగూరి హన్మంతు, రాధ, మహేష్, ముక్రం, మౌలానా, ఉస్మాన్, రాంబాబు, సాయిఈశ్వరి, పద్మ, జ్యోతి, లక్ష్మీరాజం, కిరణ్, వంశీకృష్ణ, సమీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరీ చేయాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులకోసం రాష్ట్ర ప్రభుత్వానికి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ప్రతిపాధించిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు విన్నవించారు. మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ సాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని శ్రీరామ్‌సాగర్ వరద కాల్వ నుండి ఆత్మకూర్ గ్రామ పరిధిలోని మూడు చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని వెంనటే మ ంజూరీ చేయాలని మంత్రి ఉత్తమ్‌ను కోరగా, నియోజకవర్గంలోని రెండు బస్సు డిపోలకు అదనపు బస్సులు కేటాయించాలని మంత్రిపొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని మండల కేంద్రాల నుండి గ్రామాలను కలుపుతూ హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరారు.

## క్రీడలతో ఆరోగ్యం

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**- మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు స్మారక కేపీఎల్ టోర్నమెంట్ ప్రారంభం**

కోరుట్ల, ప్రభాతవార్త



యువత, విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మంచి ఆరోగ్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని కళాశాల మైదానంలో ఐపీఎల్ తరహాలో కేపీఎల్ సీజన్ -5ను ఇరువురు మంగళవారం ప్రారంభించారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జ్ఞాపకార్థంగా నరి ్సంగరావు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ క్రీడాకారులు చూపే శక్తి సామర్థ్యాలు ఆ దేశ ఆరోగ్య సూచికలు అభివృద్ధి నిదర్శనాలని అన్నారు. యువత మంచి మార్గంలో నడవాలని, మంచి నడవడిక నేర్చుకోవాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార యక్రమంలో డీఎస్పీ రాములు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్,వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, అన్వర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాగభూషణంలో పాటూ నిర్వాహకులు మొయిజ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతుల కల్పించేందుకు కృషి చేస్తా

**-విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి డబుల్ బెడ్రూమ్ కాలనీ వాసుల వినతి**
**-సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించి మూడు నెలలు గడుస్తున్నప్పటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదని, చీకట్లో ఉంటున్నామని డబుల్ బెడ్రూమ్ కాలనీ వాసులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లలో విద్యుత్ కనెక్షన్ ఇప్పించడంతోపాటు తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. లబ్ధిదారులు విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మూడు నెలలుగా విద్యుత్ కనెక్షన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ఇంట్లో విద్యుత్ లేకపోవడం తో పిల్లలు, మహిళలు, వృద్ధులు చీకట్లో మగ్గుతున్నారని, తక్షణమే డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. నిరుపేదల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో, మౌలిక వసతుల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిరుపేదల ఇళ్లలో కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు తక్షణమే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో పాటు నీటి వసతి కల్పించేందుకు అధికారులు తక్షణమే చొరవ చూపాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు.

# టీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ టి.ఎన్.జీ.ఓ. ల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ను మంగళవారం ఆవిష్కరించారు. టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో టీఎన్జీవోలు జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల నిరంతర కృషి వలననే జగిత్యాల జిల్లా అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నదని, ఈ సంవత్సరం కూడా ఇదే స్ఫూర్తి తో పనిచేద్దామని అన్నారు. తదుపరి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సాహెద్బాబు, మహమూద్, రాజేందర్, రాజేశం, సుగుణకర్, మధుకర్, మమత, శైలజ, శ్రావణి, రాజశ్రీ, అరుణ, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, కుమారస్వామి, సంపత్, హరి ప్రసాద్, ప్రమోద్, మోహన్, మహేష్, కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులలో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ యాదవ సంఘం సమావేశం మంగళవారం రోజున యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో యాదవులకు ప్రాధాన్యం కల్పించాలని యాదవులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం పై చర్చించారు అనంతరం సభ్యత్వ నమోదు యాదవుల ఐక్యత హక్కుల సాధన తదితర విషయాలు చర్చించి సంఘ సభ్యులు మొత్తం సభ్యత్వం తీసుకోగ సభ్యత్వ రసీదులను జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అడహాక్ కమిటీ మండల ఇంచార్జి బైరి మహేష్ యాదవ్ మోతుకు మహేష్ యాదవ్ జంగ జలందర్ యాదవ్ ఎరవేణి వినోద్ యాదవ్ జంగిలి గోవర్ధన్ యాదవ్ ముక్కల రాజన్న యాదవ్ రాజు యాదవ్, నర్సయ్య యాదవ్ పెంట మల్లయ్య నర్సయ్య యాదవ్ నర్సయ్యభూమక్క యాదవ్ నగరాణి యాదవ్ మల్లేశ్వరి యాదవ్ సునీత యాదవ్ సత్తవ్వ యాదవ్ యాదవ్, రాజారపు దుబ్బయ్య యాదవ్ రాయమల్లు యాదవ్ గోనే మల్లేష్ యాదవ్ సాగర్ యాదవ్ కిష్టయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, లింక్స్, ఈమెయిల్, వెబ్సైటు, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండని అన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థినిలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కళాశాల హైద్రాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ అండర్ 19 మహిళ క్రికెట్ విభాగంలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ముగ్గురు సెకండ్ ఇయర్ విద్యార్థులు చొక్కాల వైష్ణవి, సామల పూజా, మచ్చ నవితలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి క్రికెట్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి సర్టిఫికేట్లు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు అభినందించారు. క్రీడలలో రాష్ట్రంలోనే మా కళాశాలకి ప్రత్యేక స్థానం ఉంది అని తెలిపారు. కళాశాల ఇన్చార్జి పిడి, అధ్యాపకులు బండ్ల భాస్కర్ మాట్లాడుతూ ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో క్రికెట్ లో పాల్గొని మిగతా విద్యార్థినులకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొని, విద్యార్థులను అభినందించారు.

## వెల్దుర్తి గ్రామంలో కుటుంబాన్ని పరామర్శించిన దావసంతా సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన పోతుగంటి లింగయ్య గౌడ్ అనారోగ్య కారణంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ తాగు వసంత సురేష్ వారి వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి ఆనందరావు రూరల్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ మాజీ జడ్పీటీసీ శోభ నాయకులు వెంకటేశ్వర్ రావు రవీందర్ రావు లక్ష్మీరాజం రంగు గోపాల్ ప్రతాప్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ కిషన్ నాయకులు ఉన్నారు

# జగిత్యాల వార్త

## సహకార సంఘం ఏర్పాటు కోసం తుంగూరు గ్రామ రైతుల వినతి

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామాన్ని ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేయాలని తుంగూరు గ్రామ రైతులంతా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్ కి వినతిపత్రం అందించారు. మండలంలో ఇప్పటికే రెండు సొసైటీలు ఉండగా గతంలో తుంగూరు గ్రామం కూడా సొసైటీ గా ఉండేది తర్వాత రోజులలో నూతన మండలం మండలంలో కొల్వాయి, బీర్పూర్ లలో రెండు సొసైటీలు మాత్రమే ఏర్పాటు అయినాయి. జనాభా పెరుగుదలతో మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ గా తుంగూరు గ్రామం ఉండగా అత్యధిక జనాభా కలిగి ఉన్న గ్రామం ఇప్పుడు రైతులంతా తమ దగ్గరలో ఉన్న మరో నాలుగు గ్రామాలను కలిపి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేస్తే రైతులందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంటుందని తుంగూరు గ్రామ రైతులు తెలుపుతున్నారు. జగిత్యాల జిల్లాలో ప్రభుత్వం నూతనంగా 10 సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చిందని ప్రతిపాదించిన గ్రామాలలో తుంగురు గ్రామం కూడా ఒకటని తుంగూరు లో సొసైటీ ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రకారం తుంగూరు గ్రామంలో చుట్టూ ఉన్న గ్రామాలను కలుపుకొని ప్రత్యేక సొసైటీగా ఏర్పటు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ద్వారా తమ గ్రామానికి ప్రతిపాదించిన సొసైటీని కచ్చితంగా ఏర్పాటు చేసేందుకు కలెక్టర్, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి సొసైటీ ఏర్పాటు కు ఖచ్చితమైన చర్యలు తీసుకొని కచ్చితంగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. తుంగూరు చుట్టూ ప్రక్క గ్రామాల రైతులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న కళ సహకార సంఘం ఏర్పాటు అని అటువంటి సొసైటీ ఏర్పాటుకు ఇప్పుడు అవకాశం వచ్చిందని కచ్చితంగా తుంగూరులో సొసైటీ ఏర్పాటు చేయాల్సిందేనని రైతులు తెలుపుతున్నారు. సొసైటీ ఏర్పాటుకు సంబంధించి వినతిపత్రం అందించిన వారిలో తుంగూరు గ్రామ రైతులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ అందజేత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మంగళవారం రోజున గ్రామస్థాయిలో యువకుల నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ టోర్నమెంటును సునీత నరేష్ రెడ్డి స్పాన్సర్ గా వ్యవహరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాటు గురికాకుండా గేమ్స్ వలన యువత పెడదారిన పోకుండా ఉండడానికి ఎంత ఉపయోగకరంగా ఉంటాయని వారికి మానసికంగా దృఢంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు ఈ టోర్నమెంట్లో గెలుపొందిన జట్టు పుప్పాల రాజశేఖర్ (కోటి ) రన్నర్పుగా నిలిచిన జట్టు మెడపట్ల కళ్యాణ్ జట్లకు వీరికి మాజీ ఉప సర్పంచ్ పడిగేల నరేష్ సునీత సర్పంచ్ పోగల శ్రీనివాస్ రెడ్డి సంధ్యారాణి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ జనరల్ సెక్రెటరీ ఉప్పల రాజశేఖర్ తోట సతీష్ మేడపట్ల శేఖర్ బోధనపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# వైద్యురాలిపై హత్యాచారం ఘటనలో కోర్టు తీర్పు హర్షణీయం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

కోల్ కతా లో జూనియర్ వైద్యురాలి పై హత్యాచారం, హత్య ఘటనలో నిందితుని పట్ల కోర్టు తీర్పు హర్షణీయమని మెట్పల్లి ఐ ఎం ఏ అధ్యక్షుడు డాక్టర్ జె. గంగాసాగర్ అన్నారు. పట్టణంలో ఐ ఎం ఏ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..హత్య కేసు నిందితునికి జీవిత ఖైదు శిక్ష వేయడం ఐఎంఏ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు, ఇట్టి కేసులో అనుమానితులుగా మరి కొందరు వ్యక్తులు ఉన్నారని, వారికి కూడా తగిన శిక్ష విధించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పి. రవి, ట్రెజరర్ నిర్మల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్, అమరేశ్వర్ , సంయుక్త కార్యదర్శి రమేష్ రెడ్డి, ఐఎంఏ మహిళ ప్రతినిధి డాక్టర్ రాజ్యలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ నెంబర్ జాకబ్ కిరణ్ కుమార్, సెంటర్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ త్రిలోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డాక్టర్



రాజేశ్వర్, డాక్టర్ సాయి కృష్ణ ,డాక్టర్ సాగర్ పటేల్, డాక్టర్ సదానందం, సభ్యులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

## నిర్మాణంలో ఉన్న సెల్ టవర్‌ను తక్షణమే నిలిపివేయాలి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ రానావేని సుజాత సత్యనారాయణ లకు మంగళవారం వినతిపత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ సెల్ టవర్ ద్వారా పరిసరాల ఇండ్ల లో ఉన్న కుటుంబ సభ్యులకు రేడియేషన్ ద్వారా అనారోగ్యా సమస్యలు ఎదురవుతాయని, చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని అట్టి నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో ఇల్లెందుల శ్రీనివాస్ గుంటుక గంగాధర్ రాంపల్లి నాగభూషణం బొమ్మ కంటి గోపి గణేష్ రవి సురేష్ విజయ్ శ్రీరాములు గౌడ్ పరంధాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**-సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి అని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అక్షర హైస్కూల్లో భారత్ స్కౌట్స్, గైడ్స్ ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణతో, నీతి నిజాయితీతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఎం ఈ ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. భారత్ స్కౌట్స్ గైడ్స్ మెటుపల్లి లో ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అందరు విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్, జిల్లా స్కౌట్ అధికారులు మధుసూదన్, వినోద్ ,పాఠశాల కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మరిమడ్లలో నీటి ఇక్కట్లు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా ప్రజలకు నీటి ఇక్కట్లు ఎదురవుతున్నాయి. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల రాక గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా చాలీచాలని నీరు మాత్రమే గ్రామంలోని కొన్ని కాలనీలలో వస్తుంది. కొన్ని కాలనీలలో పూర్తిగా నీరు రాక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లోకి నీరు రాక పంట పొలాల నుంచి నీరు తెచ్చుకుంటున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. వెంటనే గ్రామంలోని అన్ని కాలనీలకు సరి పడే తాగునీటిని అందించాలని, నీటి కొరతను తీర్చాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## రోడ్డు సేఫ్టీపై అవగాహన

కొనరావుపేట, ప్రభాతవార్త.

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు సేఫ్టీపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి వెహికిల్‌కు సరైన పత్రాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, ఎస్ఐ రాహుల్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో మొదలైన మొదటి రోజు గ్రామసభలు

జగిత్యాల జిల్లా బీర్పూర్ :

మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 సంక్షేమ పథకాలకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు లో లబ్ధిదారుల ఎంపికలో అమలులో భాగంగా మొదలైన గ్రామసభలు తుంగూరు గ్రామం చెర్లపల్లి ,చిత్రవేణి గూడెంలో మొదటి రోజు అధికారులు నిర్వహించారు. తుంగూరు గ్రామసభ కు మండల స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్, ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్, గిర్దావర్ రాహుల్, ఏఈఓ వినోద్ ఆధ్వర్యంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ వసీం, కార్యదర్శి మల్లికార్జున్ లబ్ధిదారుల వివరాలు తెలియజేశారు. చిత్రవేని గూడెం గ్రామసభ ఎంపీడీవో లచ్చులు, గిరి దావర్ శ్రీనివాస్ఆధ్వర్యంలో కార్యదర్శి ఆదిత్య, గ్రామ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి లబ్ధిదారుల వివరాలు చర్లపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ ఏఈ విశ్వేంధర్ రావు ఆధ్వర్యంలో కార్యదర్శి నరసయ్య లబ్ధిదారుల వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్లు మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఇది నాలుగు రోజులతో పూర్తి అయ్యే ప్రక్రియ కాదని లిస్టులో పేర్లు రానివారు ప్రజలంత ఆందోళన చెందకుండా ఉండాలని లబ్ధిదారుల ఎంపికలో ఏవైనా సందేహాలు ఉంటే తర్వాత కూడా తమ దృష్టికి తీసుకువస్తే తొలగిస్తామన్నారు.

## అభివృద్ధికి కృషి చేయాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పదవులు శాశ్వతం కాదని, పదవి లేకున్నా పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా శాయశక్తులా కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన సాధారణ చివరి సమావేశం,పదవీ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో 40 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాలకవర్గాన్ని,విశిష్ట సేవలందించిన ఉద్యోగులను సన్మానించగా.. విద్యుత్ శాఖ ఏ ఈ అమరెందర్ వార్డుల్లో విద్యుత్ సమస్యల పట్ల స్పందించి సేవలందించినందుకు గాను,మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం పట్ల సేవలందించిన ముజీబ్ లను ఎమ్మెల్యే సన్మానించారు. అలాగే పారిశుధ్య సిబ్బందికి అవసరమైన గ్లౌజులు, ఆప్రాన్లు, పనిముట్లు కొనుగోలు చేయడంతో పాటు చెత్త తరలించే వాహనాలకు మరమ్మతులు చేయించాలని సభ్యులు కోరారు. వెటర్నరీ డాక్టర్ సర్టిపై చేసిన మాంసాన్ని మాత్రమే పట్టణంలో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు,మున్సిపల్ కమిషనర్ మోహన్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పనుల నిలిపివేతకు హైకోర్టు స్టే

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలో నిర్మించనున్న నాలుగు వరుసల జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణానికి హైకోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే.. మండలంలోని పలు గ్రామాల్లోని రైతులు విలువైన భూములు కోల్పోతున్నామని న్యాయస్థానాన్ని కోరడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు హైకోర్టు అడ్వకేటు దురిశెట్టి పోచయ్య తెలిపారు. ఆర్మూర్ నుండి జగిత్యాల మీదుగా మంచిర్యాల వరకు జాతీయ రహదారిని నాలుగు వరసలుగా విస్తరించడానికి భూసేకరణ జరుగుతుంది, మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల, మేడిపల్లి గ్రామాల మీదుగా బైపాస్ రోడ్డు వెళుతుంది. కాగా సాగు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న మేము విలువైన భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నామని ఆయా గ్రామాల రైతులు నాగులపల్లి చిన్న గంగారెడ్డి, నాగులపల్లి పెద్దగంగారెడ్డి,సార్ల శ్రీనివాస్, పుదుకారం నారాయణ, నీలి గంగారెడ్డి, పోడేటి రాము, శ్రీగద్దె బ్రహ్మయ్య, పుప్పాల నర్సయ్యలు హైకోర్టు న్యాయవాది దురిశెట్టి పోచయ్య ద్వారా కోర్టును ఆశ్రయించగా.. దీంతో గ్రామాల్లోని నాలుగు వరసల రోడ్డు విస్తరించే పనులు నేషనల్ హైవే యాక్ట్ 1958 ఏ, బీ, సీ ప్రకారం వ్యవహరించలే నందున,పనులను నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయగా.. మండలంలోని రైతులు కోర్టు ఉత్తర్వులతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయం సాగు చేసుకుంటూ చిన్న జీవనం కొనసాగిస్తున్న భూముల మీదుగా బైపాస్ రోడ్డు నేషనల్ హైవే 63 నిర్మాణం చేయడానికి భూ సేకరణ చేయడం జరిగిందని, అత్యధిక విలువ గల భూములను పోతాయని, ఆర్థికంగా నష్టం జరుగుతుందని కోర్టుకు వెళ్లామని తెలిపారు.

## అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే మాస్టర్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఈ నెల 18, 19, 20, 21, తేదీలలో 4 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరిగిన 1వ జపాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా ఇన్విటేషనల్ అంతర్జాతీయ కరాటే క్యాంప్ మరియు టోర్నమెంట్ 2025 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్,రాష్ట్రా టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జపాన్ దేశం నుండి విచ్చేసిన నలుగురు కరాటే మాస్టర్లు ఇమురా, తనియామ, హిరయామ, హిరోసి మాస్టర్ల సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో బండా లింగా పుర్ గ్రామానికి చెందిన నవీన్ మాస్టర్ ఉత్తీర్ణత సాధించాడు. ఈ పోటీలకు వివిధ దేశాలు మరియు రాష్ట్రాల నుండి 1500 మంది కరాటే క్రీడాకారులు, మాస్టర్లు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, శిక్షణ శిబిరం,టోర్నమెంట్ పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవణ్ కళ్యాణ్, నవీన్ , విశ్వంత్, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేటలోని వాసవి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మహిళా పోలీస్ సంధ్యారాణి విద్యార్థినీ, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మంగళవారం అవగాహన కల్పించారు. 100 డయల్ ప్రాధాన్యతను ఈ సందర్భంగా వివరించారు. మహిళలు, బాలికల కోసమే షీ టీమ్స్ పని చేస్తున్నాయని, ఎటువంటి సమస్య ఉన్న 8712656425 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.



# సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్**

**వీర్నపల్లి జనవరి 21, ప్రభాత వార్త:**



కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని (మార్క్సిస్టు) సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరహగనున్నాయని 25న సంగారెడ్డిలో జరుగు భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్య లో తరలి రావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు వీర్నపల్లి మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆయన సీపీఎం జిల్లా నాయకులు మండల నాయకులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు) (సిపిఎం) నాలుగవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు ఈ మహాసభలలో రైతులు మహిళలు కార్మికులు విద్యార్తులు యువజనులకు సామాజిక తరగతులలో ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుంటుకు నరేందర్, రాజేల్లయ్య,మనోజ్,సీపీఐ నాయకులు అంజయ్య, దేవయ్య కార్మిక సంఘం నాయకులు వెంకటి,రాజేశం తదితరులు పాల్గొన్నారు

## పది విద్యార్థులకు అల్పాహారం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం అల్పాహారం అందజేశారు. అల్పాహారం అందచేసిన దాతలకు ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయ శ్రీ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మరియు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్ర భవనాన్ని మంగళవారము జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న భవనాలను తొందరగా పూర్తి చేయాలని భవన నిర్మాణ కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. మాతా శిశు సంరక్షణ, ఎన్సీడీలో క్యాన్సర్, రక్తపోటు, మధుమేహ నమోదు ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు పై దిశా నిర్దేశం చేశారు. జిల్లా వైద్యాధికారి వెంట వైద్యాధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డిపిఓ రాజేందర్, డి డి ఎం కార్తీక్ లు పాల్గొన్నారు.


## పది విద్యార్థులకు అల్పాహారం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం అల్పాహారం అందజేశారు. అల్పాహారం అందచేసిన దాతలకు ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయ శ్రీ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.


## రోడ్డు ట్రాఫిక్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట :**



రోడ్డు భద్రత పై విద్యార్థులు ,యువత అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . వారోత్సవాలలో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళ వారం అవగాహన కల్పించారు .ప్రతి ఒక్క విద్యార్థి తమ ఇంటి సభ్యులకు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు . అతి వేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు . అదే విధంగా మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడుపరాదాని తెలిపారు . విద్యార్థులు ఉన్నత చదువులతో అత్యున్నత శిఖరాలను అధిరోహించా లని కోరారు . కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## నెహ్రు నగర్ పాఠశాలలో ప్రతిభ పోటీలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

పట్టణంలోని నెహ్రు పాఠశాలలో ప్రతిభ పోటీలు నిర్వహించారు. మంగళవారం విజేతలకు మొదటి స్థానంలో లక్షిత గీతానగర్ రెండో స్థానం రిషిక జడ్పిహెచ్ఎస్ లింగన్నపేట మూడవ స్థానంలో నెహ్రూనగర్ లో నిలిచారు. మోడల్ స్కూల్ కేజీబీవీ విభాగంలో కే మనితేజ టి ఎస్ఎంఎస్ మండెపల్లి మొదటి స్థానంలో కె లక్ష్మీ ప్రసన్న కేజీబీవీ సిరిసిల్లలు రెండవ స్థానంలో విజేతలుగానిలిచారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో సాహితి జెడ్పిహెచ్ఎస్ ఆవునూరు మొదటి స్థానము ,ఎన్ వర్షసజడ్పీహెచ్ఎస్ రుద్రంగి రెండో స్థానం, సయ్యద్ రుమానా జడ్పీహెచ్ఎస్ గంభీరావుపేట మూడో స్థానంలో మోడల్ స్కూల్ కేజీబీవీ విభాగంలో ఎం విగ్నేష్ టి ఎస్ఎంఎస్ మండేపల్లి మొదటి స్థానం, కే లహరి టి ఎస్ ఎం ఎస్ బోయిన్పల్లి రెండవ స్థానంలో నిలిచారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ జిల్లా విద్యాధికారి బొల్లం జగన్మోహన్ రెడ్డి గారు మండల విద్యాధికారి శ్రీ రఘుపతి గారు మెమెంటో , సర్టిఫికెట్లుమరియు నగదు బహుమతిని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా అధ్యక్షులు చేరాల తిరుపతి , జిల్లా పరిషత్ హై స్కూల్ గీతా నగర్ ప్రధానోపాధ్యాయులుఅర్చనా , మంజులారాణి ఎల్టా కార్యవర్గ సభ్యులు సదానందం మీనాక్షి , ఆడెపు గణేష్, ఎండి రహీమ్ , బి .వసంత్, బి వసంత్,మంద పద్మలత లు పాల్గొన్నారు.




## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రినిమంగళవారం అందించారు . గ్రీన్ కో ఫౌండేషన్ పెద్ద లింగాపూర్ వారు విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసం కొరకు విద్యార్థులకు క్రీడా సామాగ్రిని మరియు పాఠశాల భద్రత కొరకు సీసీ కెమెరాలను అందించారు . పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులు గణేష్, సాంబా రెడ్డి, అజిత్ లను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు ఎంతో ముఖ్యమన్నారు .శారీరక ఎదుగుదలకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీను, దావీదు,శ్రీనివాస్,సురేష్, సంజీవ్, శ్రవణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



మండలం లోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థిని మైథిలి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ మంగళ వారం పేర్కొన్నారు . 9వ తరగతి చదువుతున్న మైథిలి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని ప్రిన్సి పాల్ తెలిపారు . జగిత్యాల జిల్లా లో జరిగిన ఉమ్మడి జిల్లా క్రికెట్ స్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభని కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకి ఏంపిక అయినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను తెలిపారు.ఈనెల 22 నుండి 24 వరకు జరిగే పోటీలలో మైథిలి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు . సెక్రటరీ నర్ర శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మైథిలి ని అభినందించారు .

## గౌడ సంఘం అధ్యక్షునికి సత్కారం

**ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్**

**తంగళ్ళపల్లి,జనవరి 21,ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బీపేట మల్లయ్యను ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సత్కారం చేసిన ఫ్యాక్స్ డైరెక్టర్ కు గౌడ సంఘం అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొన్నం శంకర్ గౌడ్,కుక్కల బాలయ్య, పడిగే నారాయణ తదితరులున్నారు..

## పలు వార్డులలో ప్రజాపాలన వార్డు సభలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని పలు వార్డులలో ప్రజాపాలన వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే వార్డు సభ్యులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులందరూ వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య , వార్డు కౌన్సిలర్ అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24న కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ఖట్టర్

## బహిరంగ సభాస్థలిని సందర్శించిన బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర పట్టణాభివృద్ధి,గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈనెల 24న కరీంనగర్‌కు రానున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన 24 గంటల పాటు నిరంతరాయంగా తాగు నీటి సరఫరా కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభిస్తారని అన్నారు. వాటితోపాటు అంబేద్కర్ స్టేడియంలో రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను, రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల ప్రారంభిస్తారని అన్నారు. అట్లాగే నగరంలోని ఆంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని,దీంతోపాటు రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ల ను, సుభాష్ నగర్ పాఠశాలలో రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ ను సందర్శించి,డంప్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి



తెలుసుకుంటారని చెప్పరు. హౌజింగ్ బోర్డు కాలనీ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కేంద్ర మంత్రి ఖట్టర్ రాకను పురస్కరించుకుని స్థానిక ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కమిషనర్ చాహత్ బాజ్ పేయి అంబేద్కర్ స్టేడియం వద్ద నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, మార్వాడీ గవర్నమెంట్ స్కూల్, హౌజింగ్ బోర్డులో నిర్వహించబోయే బహిరంగ సభా స్థలి, డంప్ యార్డ్ ప్రాంతాలను సందర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. అట్లాగే హౌజింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభాస్థలి ప్రాంగణాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి ఖట్టర్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బండి సంజయ్ కోరారు.

# రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పెద్దపీట

## మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల పరిధిలోని దేవంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన గోదాం, భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కవ్వంపల్లికి దేవంపల్లి సొసైటీ చైర్మన్ కసిరెడ్డి లతా ప్రభాకర్ రెడ్డి, పాలకవర్గము ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశామని చెప్పారు. కానీ కొన్ని బ్యాంకులలో సాంకేతిక లోపం వలన కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారికి కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామని తెలిపారు. దేవంపల్లి గ్రామంలో 117 మంది రైతులకు గాను 18 మంది లక్షలోపు రుణమాఫీ పొందినారని, 74 మంది రెండు లక్షల రుణమాఫీ పొందాలన్నారు. గత ప్రభుత్వం పదేండ్ల పాలనలో రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, లక్షల కోట్ల అప్పులు చేసి కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశాడని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను కట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నాన్న తంటాలు పడుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమం కోసం పాటుపడేదన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల



కోసం అనేక సంక్షేమ ప్రవేశపెట్టి, రైతులకు ఉచిత విద్యుత్తు,రుణమాఫీ, సబ్సిడీ పనిముట్లు, యంత్రాలు, ఇచ్చారని గుర్తు చేశారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే సంఘాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవంపల్లి సొసైటీ అధ్యక్షులు కసిరెడ్డి లతా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీధర్, మండల యువజన అధ్యక్షులు కోంద్ర సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్, మాజీ అధ్యక్షులు జీడి శ్యాంసుందర్, శ్రీనివాస్ రెడ్డి, ఇర్ఫాన్, వరాల చారి, నరేష్, ముక్కెర సతీష్, ప్రేమ్ కుమార్, గుడాల మహేందర్, మాడ తిరుపతిరెడ్డి, వాల అంజిత్ రావు, సహదేవ్, బుర్ర శ్రీధర్ గౌడ్, సీఈఓ మల్లికార్జున రెడ్డి, సంఘం డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్దీకరణ కేంద్రాన్ని సంధర్శించిన మేయర్

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** నగర ప్రజలకు ప్రతి రోజు నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా నీటి శుద్దీకరణ కేంద్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. నగరపాలక సంస్థ నీటి సరఫరా లో భాగంగా మంగళవారం నగరంలోని మానేరు డ్యాం సమీపంలో గల నీటి శుద్దీకరణ కేంద్రాన్ని సందర్శించారు. నగరపాలక సంస్థ కు చెందిన 1.10 కోట్ల నిధులతో ఇటివల ఏర్పాటు చేసిన 350 హెచ్ పి అదనపు మోటారు పంపు, ప్యానల్ బోర్డు, 500 మె. వా జనరేటర్ ను కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నగరంలోని కోర్టు రిజర్వాయర్ లో నగరపాలక సంస్థ 70 లక్షల నిధులతో నిర్మాణం చేసిన ఏఈ క్వాటర్స్, షెడ్లను కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండారి వేణు, అధికారులతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సంధర్బంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా విభాగం లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. లో లెవల్, హై లెవల్ ప్రతి రోజు నీటి సరఫరా లో గత కొంత కాలంగా తరుచు అంతరాయ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో అలాంటి సమస్య పునరావృతం కాకుండ నగర నీటి శుద్దీకరణ కేంద్రం లో 350 హెచ్ పి స్టాండ్ బై మోటారు పంపు, ప్యానల్ బోర్డు, కొత్త జనరేటర్ ను అమర్చామని తెలిపారు. నీటి శుద్దీకరణ ప్రక్రియలో విరామం లేకుండ మోటారు పంపులు నడిచి, తరుచు రిపేర్ వస్తున్నందున స్టాండ్ బై మోటారు పంపు ఉండేలా కొత్త మొటారు పంపును ఏర్పాటు చేశామన్నారు. దీంతో ఫిల్టర్ బెట్ శుద్దీకరణ ప్రక్రియలో అప్పుడు ఎలాంటి సమస్యలు రావన్నారు. నగర ప్రజలకు ప్రతి రోజు సమయానికి అనుగుణంగా మంచి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీస్కున్నామని తెలిపారు. నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అమృత్ 2 లో విలీన గ్రామాల డివిజన్ల కు కూడ ప్రతి రోజు మంచి



నీరు అందించేలా 143 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే వాటి పనులు పూర్తి చేసి ప్రజలకు ప్రతి రోజు నీరు సరఫరా చేస్తామని తెలిపారు. నగర నీటి శుద్దీకరణ కేంద్రంలో అమృత్ 2 లో అదనంగా ఒక సంపు నిర్మాణం చేయడంతో పాటు మరో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవసరమున్న చోట మంచి నీటి రిజర్వాయర్లు నిర్మాణం చేసి, ప్రజలకు త్రాగు నీటి సరఫరా లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, ఏఈ గట్టు స్వామీ, ఫిల్టర్ బెడ్ ఇంచార్జ్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన వార్డు సభలను సందర్శించిన కమీషనర్



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన ప్రజాపాలన వార్డు సభలను అధికారులు విజయవంతం చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన సంక్షేమ పథకాల అమలులో భాగంగా 21,22 తేదీల్లో ప్రజాపాలన వార్డు సభలను మంగళవారం నిర్వహించారు. మొదటి రోజు నగరపాలక సంస్థ పరిదిలోని 30 డివిజన్లలో వార్డు ఆఫీసర్లు, కార్పోరేటర్ల ఆద్వర్యంలో ప్రజాపాలన వార్డు సభలు జరిగాయి. ప్రధాన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ బరోస దరఖాస్తుల స్వీకరణ జరిగింది. అందులో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పలు డివిజన్ లలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజాపాలన వార్డు సభలను సందర్శించి, డివిజన్ ప్రజల నుండి వస్తున్న ప్రధాన సంక్షేమ పథకాల దరఖాస్తులను తనిఖీ చేసి పరిశీలించారు. సంక్షేమ పథకాల పై ప్రజలకు వచ్చిన పలు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రజాపాలన వార్డు సభలో దరఖాస్తుల స్వీకరణ పై వార్డు ఆఫీసర్లు, అధికారులకు సలహాలు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం 1 నుండి 30 డివిజన్ లలో ప్రజాపాలన వార్డు సభలను ఏర్పాటు చేశామని తెలిపారు. డివిజన్ వారిగా వార్డు ఆఫీసర్, ఇంచార్జ్ అదికారుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ చేశామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల ప్రకారం ప్రధాన సంక్షేమై పథకాల అమలు కోసం అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజు నగర వ్యాప్తంగా 30 డివిజన్ లలో ప్రజల నుండి సంక్షేమ పథకాలకు సంబంధించి మొత్తం రేషన్ కార్డులకు సంబంధించి 9699, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించి 4412 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. బుధవారం 31 డివిజన్ నుండి 60 వ డివిజన్ లలో కూడ ప్రజాపాలన వార్డు సభలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు స్పష్టమైన విధానం తీస్కరావాలని నగర మేయర్ సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాల అమలు నేపథ్యంలో మంగళవారం మేయర్ 9 వ డివిజన్ లో పర్యటించారు. కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్ తో కలిసి కోతిరాంపూర్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ ప్రజాపాలన వార్డు సభను ప్రారంభించారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్ ప్రధాన సంక్షేమ పథకాల నివేధికను ప్రజలకు చదివి వినిపించారు. నగరపాలక సంస్థ వార్డు ఆఫీసర్, సిబ్బందికి దరఖాస్తుల స్వీకరణ పై ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా మేయర్ మాట్లాడుతూ ప్రధాన సంక్షేమ పథకాల పట్ల ప్రజల సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. గతంలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులు కూడ స్వీకరించడం జరగిందన్నారు. నగర వ్యాప్తంగా 55 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు కొసం ధరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఇటీవల చేసిన ఇంటింటి సర్వేలో మాత్రం ఎంక్వైరీ కోసం 40 వేల మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే రావడం జరిగిందన్నారు. సర్వై చేయడంతో ప్రజలు ఇండ్లు వచ్చాయనే ఆశలో ఉన్నారని... ప్రభుత్వం మాత్రం సొంత స్థలం ఉన్నవారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలుపడం జరిగిందన్నారు. కానీ నగరంలో సొంత స్థలాలు ఉన్న ప్రజలు 5 శాతం కూడ లేరని తెలిపారు. వారి కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఒక స్పష్టత ఇవ్వాలని కోరారు. నగరంలో చుట్టు ప్రక్కల ప్రభుత్వ స్థలాలు ఉంటే సేకరించి, లబ్ధిదారులకు కేటాయించి ఇడ్లు నిర్మాణం చేయాలనే డిమాండ్ ప్రజల నుండి వ్యక్తం అవుతుంది , ఆ దిశగా చర్యలు తీస్కోవాలని కోరారు. రేషన్ కార్డుల విషయంలో కొత్తగా వివాహం అయిన వారు చాలా డైలామాలో ఉన్నారని తెలిపారు. కొత్తగా వివాహం అయిన వారి పేర్లు వారి తల్లిదండ్రుల కార్డులో ఉన్నాయి కాబట్టి అలాంటి వారిని అందులో నుండి తొలగించి కొత్త కార్డులు ఇచ్చేలా ప్రభుత్వం చూడాలన్నారు. వివాహం అయి పిల్లలు ఉన్న వారు వారి పేర్లు కార్డులో లేకపోవడం లాంటి సమస్యలు చాలా ఉన్నాయి, అలాంటి వారి పిల్లల పేర్లను కార్డులో నమోదు చేసేలా చూడాలని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియను ఒక నిరంతరంగా ప్రత్యేక సైట్ ను రూపొందించి మీ సేవ ద్వారా రేషన్ కార్డుల జారీని కొనసాగిస్తె చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అర్హత కలిగిన లబ్దిదారులకు మాత్రమే రేషన్ కార్డులు వచ్చేలా ప్రభుత్వం జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కరీంనగర్ నగరంలో మొదటి రోజు 30 డివిజన్ లలో వార్డు సభలు జరిగాయని బుధవారం మరో 30 డివిజన్ లలో పాలకవర్గ సభ్యులు, వార్డు ఆఫీసర్ల సమక్షంలో వార్డులు సభలు జరుగుతాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది వాతావరణం లేకుండ సమస్యలు తొలగించి, సంక్షేమ పథకాల అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా
# అభివృద్ధి చేద్దాం

**మాజీ సర్పంచుల ఇబ్బందులు తొలగించండి**
**వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించండి**
**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే ఆ బిల్లులను చెల్లించి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని ఆయన కోరారు. జెండాలను, ఎజెండాలను, బేషజాలను పక్కనపెట్టి అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలందిస్తోందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో రూ.3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ భవన ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసే ఉంటామన్నారు. అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నాం, కొట్లాడుకునే జమానా పోయిందన్నారు.గతంలో నన్ను ఏ అభివృద్ధి కార్యక్రమానికి పిలవకపోయేవారు,ఈసారి పిలిచారన్నారు. రూ.3 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నమని చెప్పారు.యూరియా కొరత లేకుండా చేస్తున్నామని అన్నారు.అట్లాగే ఎరువుల మీద ఇప్పటి వరకు దాదాపు రూ.30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోదీ దే అని అన్నారు.ఒక్కో యూరియా బస్తా మీద రూ. 2,236 లు సబ్సిడీ ఇస్తున్నామని అన్నారు రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరత అనేది లేకుండా, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురుచూసే పనిలేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే అని తెలిపారు.యూరియా బస్తాలు మోసే పనిలేకుండా నానో యూరియా ప్యాకేట్లను అందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నారు. వాళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలన్నారు.గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 5 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా పల్లె ప్రగతి,రైతు వేదిక, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, హరిత వనం, కమ్యూనిటీ హాల్,.హైమాస్ లైట్స్, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలన్నీ కళ్ల ముందే కన్పిస్తున్నాయన్నారు.ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లే అని వ్యాఖ్యానించారు. గ్రామ పంచాయతీల్లో ఆయా అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిధులను విడుదల చేయడంవల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.కానీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులివ్వకుండా మాజీ సర్పంచులను వేధించడం సరికాదన్నారు. వాళ్లను బాధను అర్థం చేసుకుని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయాలని కోరారు. మానకొండూరు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా తెలివైనోడు, గతంలో గన్నేరు వరం బేగంపేట రోడ్డు నిర్మించాలని నా వెంట పడ్డారు. అది శాంక్షన్ కాగానే ఇప్పుడు గన్నేరువరంపై బ్రిడ్జి నిర్మించాలని కోరారన్నారు. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కువగా కొట్లాడితే, ఆవేశ పడితే ఆరోగ్యం ఖరాబైతది, ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికల తరువాత అభివృద్ధే ఎజెండా అని తెలిపారు. నాకైనా ఓట్లేసింది ప్రజలే, కవ్వంపల్లి సత్యనారాయణకైనా, గెలిచిన బీఆర్ఎస్ నేతలకైనా ఓట్లేసింది ప్రజలే అని తెలిపారు. అందుకే అందరం కలిసి ప్రజల కోసమే పనిచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నది నా ఉద్దేశమన్నారు.మేమైతే ఎలాంటి బేషజాలు లేకుండా పనిచేస్తం,ఎక్కడైనా సర్వసభ్య సమావేశం పెడితే కొట్టుకునే పరిస్థితి వచ్చిందా అని ప్రశ్నించారు.అది సరికాదు, మన దగ్గర ఇకపై అలాంటి పరిస్థితి రావద్దు,కలిసి కట్టుగా పనిచేసి ప్రజల కోసం పనిచేద్దమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిద్దామని చెప్పారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తేలికగా రుణాలు పొందే వెసులు బాటు ఉందన్నారు.వాటిని వినియోగించుకోవాలని రైతులను కోరారు.అట్లాగే లోన్లు తీసుకున్న వారంతా సకాలంలో చెల్లిస్తే, మిగిలిన వాళ్లకు కూడా ఈజీగా లోన్లు ఇచ్చే అవకాశముందన్నారు. తద్వారా ప్రాథమిక సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతున్ననని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన శరత్ రావును అభినందిస్తున్నానని తెలిపారు.

# అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,ప్రభాతవార్త:** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

## నేడు మంత్రి ఉత్తమ్ రాక

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం జరిగే గ్రామ సభకు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి తెలిపారు మండలంలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని అన్నారు

# కరీంనగర్ వార్త

## ప్రభుత్వ పథకాలను
# సద్వినియోగం చేసుకోవాలి
**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులతో పాటు ఇప్పుడు జరిగే గ్రామ సభలలో ఇచ్చిన దరఖాస్తులు,గ్రామ సభలలో హాజరుకు వీలుకాకపోయినా సంభందిత అధికారులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నిటినీ పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయానికి పనికి రాని భూములకు రాళ్ళు రప్పలకు కూడా రైతు భందు ఇచ్చారన్నారు. రైతుభరోసా ఉద్దేశ్యమే సాగుకు పెట్టుబడి అని వ్యవసాయమే చేయనప్పుడు ఎందుకు ఇవ్వాలన్నారు.గత ప్రభుత్వంలో భూమిలేని నిరుపేదల గురించి ఏ ఒక్క రోజు వాళ్ళు ఆలోచన చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇచ్చి ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఉపాధి హామీ పనులలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉంటే సరిపోతుందని అన్నారు.గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ఈ ప్రాంతం నుండి పౌర సరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ ఉండి విఫలమయ్యారని,అర్హత ఉన్న అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు.కేసిఆర్ మాటల గారడీతో అల్లుడు వస్తె ఎక్కడ పడుకుంటాడు మేకలు ఎక్కడ కట్టేస్తారు అని గతంలో కాంగ్రెసోళ్ల డబ్బా ఇల్లు కట్టించారు మేము డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని ఓట్లేయించుకొని రెండు సార్లు మోసం చేశారనీ తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపివో నర్సింహా రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష,డిప్యూటీ తహశీల్దార్ సుమలత,ఆర్ఐ రజినీ కుమార్,ఏఈవో రాజేంద్ర ప్రసాద్,కార్యదర్శి కన్యా కుమారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి గౌడ్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్షరాములు,శేఖర్,రవి,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు లబ్ది చేకూరు తుందని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపూర్, వేగురుపల్లి, కెల్లేడు మద్దకుంట, చెంజర్ల గట్టుదేద్దేనపల్లి, అన్నారం, దేవంపల్లి గ్రామాలలో గ్రామపం చాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ కార్యక్ర మాలు నిర్వహించారు. ఈసమావేశంలో వేగురుపల్లి లో ఎంపీడీఓ లబ్ది దారుల వివరాలను చదివి వినిపించారు. ఎవరైనా అనర్హుల పేర్లు నమో దు జరిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు. కొంత మంది అర్హులైనప్పటికి జాబితాలో పేర్లు రాలేదని అధికారులతో మొరపెట్టుకున్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరి డాక్టర్ అరవింద్, డీటి సమ్మయ్య, అధికారులు గ్రామపంచాయితి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల కోసం.. హోరెత్తిన గ్రామసభలు..

## అధికారులను నిలదీసిన జనం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదిగో నాయనా పులివచ్చే.. ఇదగో నాయనా పులివచ్చే.. అంటూ సంవత్సర కాలంగా నిరుపేద, మధ్యతరగతి ప్రజల కోసం రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇస్తామంటూ ఇప్పటికే పలుమార్లు మీసేవాల ద్వారా, ప్రజాపాలన ద్వారా, కుటుంబ సర్వేల ద్వారా దరఖాస్తులు తీసుకున్న మళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఏ మహనీయుని మదిలో మెదిలిన సంకల్పమో.. మరే ఆలోచనో తెలియదు కానీ, మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలో వార్డు సభలు, గ్రామపంచాయితీలలో గ్రామసభలు పోలీసు సిబ్బంది పహారాలో హోరెత్తించాయి. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని అనేక గ్రామాలలో రేషన్ కార్డుల కోసం అర్హులైన నిరుపేదలు వ్యవసాయ కూలీలు పనులు వదిలిపెట్టుకుని, పంచాయితీలకు, వార్డులకు పరుగులు తీసారు. మళ్లి కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని అధికారులు సూచించడడంతో సరిపడ దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో, అనేక గ్రామాలలో ప్రజలు జిరాక్స్ సెంటర్‌లకు పరుగులు తీసారు. ఇంతకి గ్రామాలలో జీవిస్తున్న అర్హులైన పేదలు మున్సిపాలిటీలలో అర్హులైన పేదలు, ప్రభుత్వ అధికార యంత్రాంగానికి ఆ క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులుగా చలామణీ అవుతున్న నేతలకు తెలియదా.. ? అంటూ ప్రజలు ఆర్డీవో మొదలుకుని తహసిల్దార్‌లను, నాయబ్ తహసిల్దార్‌లను, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను, చివరికి గ్రామ కార్యదర్శిలను సైతం ప్రజలు నిలదీసారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయితీలో ప్రజలు ఆర్డీవో రమేష్‌బాబుతో వాగ్వాదానికి దిగారు. తహసిల్దార్ కనకయ్య జోక్యం చేసుకుని, అర్హులైన పేదల నుండి తిరిగి దరఖాస్తులు తీసుకుంటామని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. గ్రామ సభలో కొద్ది సేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అర్హులైన పేదలకు ఇందిరమ్మ లిస్టు అధికారులు చదివి వినిపించగా, ప్రజల ఒక్క పెట్టున లేచి ఆ లిస్టు తప్పుల తడక అని, అంతకంటే అర్హులైన నిరుపేదలు ఉన్నారని చెల్పూర్ గ్రామ ప్రజలు గగ్గోలు పెట్టారు. దీనితో పలుమార్లు అక్కడే ఉన్న పోలీసులు ప్రజలను సముదాయించే ప్రయత్నం చేసారు. సింగాపూర్ గ్రామంలో రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదల అధికారులను నిలదీసారు. వీణవంక మండలంలోని మల్లన్నపల్లి, హిమ్మత్‌నగర్, బ్రాహ్మణపల్లి, కనగర్తి, రామకృష్ణపూర్, రెడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి, ఎలబాక గ్రామాలలో అర్హులైన నిరుపేదలు రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం అధికారులను నిలదీసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో శ్రీధర్, ఇతర రెవెన్యూ అధికారులు ప్రజలు సంతృప్తి పడే సమాధానం చెప్పలేకపోయారు. కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి, కన్నూరు, శనిగరం, గూడురు గ్రామాలలో అర్హులైన పేద ప్రజలు తహసిల్దార్ సురేష్‌ను, ఎంపిడివో జి బాబును, ఇతర రెవెన్యూ అధికారులను నిలదీసారు. అర్హులైన పేదలకు కార్డులు వచ్చే విధంగా చేస్తామని వారు నచ్చచెప్పడంతో సమస్య సద్దుమనిగింది. హుజురాబాద్ మున్సిపాలిటిలోని 13వ వార్డులో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యను వార్డు ప్రజలు రేషన్ కార్డుల కోసం నిలదీసారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వార్డు సభల్లో అర్హులైన పేదలకు

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు దక్కవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయా వార్డులలోని ప్రజలు అధికారులకు మొర పెట్టుకున్నారు. ఎదిఏమైనప్పటికి మంగళవారం జరిగిన వార్డు సభలు, గ్రామసభలు పొద్దాస్తామానం జిరాక్స్ సెంటర్‌ల చుట్టూ తిరిగి దరఖాస్తు ఫారాలు, కులదృవీకరణ పత్రాలు, ఆధార్ జిరాక్స్‌లు సంపాదించడానికే సమయం గడిచిపోయింది.






# గ్రామాలు, వార్డులలో ప్రజా పాలన గ్రామ సభలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో, మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో ప్రజా పాలన సభను మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు రేషన్ కార్డుల విషయంలో కానీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కానీ, రేషన్ కార్డులో తమ పిల్లల పేర్లు ఎంట్రీ కాకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పిల్లల పేర్లు రేషన్ కార్డులో రాకపోవడం బాధకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సర పాలన గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క నిరుపేద కూడా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేవలం ప్రజా పాలన పేరిట పథకాల అమలు చేస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించకుండా ఖచ్చితంగా ప్రతి ఒక్క రేషన్ కార్డు లేని వ్యక్తికి రేషన్ కార్డులు అందజేయాలని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను రిలీజ్ చేయడంతో పాటు జంటలకు తులం బంగారం ఇచ్చే విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభను మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, వార్డ్ కౌన్సిలర్ దిడ్డి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలను గురించి పూర్తిస్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు దశలవారీగా అర్హులను గుర్తించడంతో పాటు గ్రామస్తుల అందరి సమక్షంలో గ్రామ సభను నిర్వహించి తుది జాబితాను తయారు చేయనున్నారు. దీనిలో భాగంగా 26వ వార్డులో ఇప్పటికే గుర్తించిన అర్హుల జాబితాను చదవడంతో పాటు వార్డులో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లులు లేని వారి వద్ద నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆయాజ్, కౌన్సిలర్ దిడ్డి రాము మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అర్హులైన వారు లిస్టులో పేర్లు రానంతమాత్రాన బాధపడకుండా దరఖాస్తు చేసుకోవాలని, తప్పకుండా ప్రతి ఒక్క అర్హునికి లబ్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.



# గ్రామ సభల్లో అధికారుల నిలదీత

**వీణవంక, ప్రభాత వార్త:**

గ్రామ సభల్లో సంక్షేమ పథకాలు అర్హులకు రాకుండా అనర్హులకు ఎలా వచ్చాయని అధికారులను నిలదీశారు. మొదటి రోజైన మంగళవారం మండలంలోని మల్లన్నపల్లి, హిమ్మత్ నగర్, బ్రాహ్మణ పల్లి, కనపర్తి, రామకృష్ణా పూర్, రెడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి, ఎలబాక గ్రామాల్లో రైతు భరోసా, ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పై ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారుల సమక్షంలో జరిగింది. సభ ప్రారంభంలో అధికారులు పథకాల నిబంధనలు, గుర్తించిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. అంతే కాకుండా అర్హులైన వారుంటే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులు వెళ్ళిన ఎలాంటి నిరుపేదలకు ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు అర్హులు గా ఎందుకు గుర్తించారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఉప తహశీల్దార్ నిజమొద్దీన్, పంచాయితీ సెక్రటరీ లతో పాటు గ్రా మాల ప్రజలు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# ప్రజలు అధైర్య పడవద్దు

## -- దరఖాస్తులు నిరంతర ప్రక్రియ

## -- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు నిరంతర ప్రక్రియగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ



పరిధిలోని పలు వార్డులలో నిర్వహించిన సభలకు ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. 30 వార్డులలో ఇందిరమ్మ అర్హత జాబితా ప్లాట్ ఉన్నవారు 2507, ప్లాట్ లేని వారు 2421 వచ్చినవి. రేషన్ కార్డ్స్ 646, మంగళవారం 18 వార్డులలో కొత్త రేషన్ కార్డ్స్ 471, సభ్యుల నమోదు 354, ఇందిరమ్మ ఇండ్లు 488, మొత్తం 1313 దరఖాస్తులు వచ్చినవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే వార్డు సభలో ప్రజలు హాజరై ఇందిరమ్మ ఇండ్లు కొత్తగా నమోదు, కొత్త రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చని, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురి కాకుండా వార్డు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ అయాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనజర్ జి. రాజిరెడ్డి, సూపర్ వైజర్లు నరేష్, శ్రీధర్, ప్రదీప్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, వాణి, భాస్కర్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో చెక్కపల్లి హైస్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలి అనే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లిదండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల ఎంఈవో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.



# పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని పురోభివృద్ధికి పాటు పడాలి

– సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్
– 16 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో నూతనంగా జాయిన్ కాబోయే ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యు ఉద్యోగుల డిపెండెంట్స్ 16 మందికి యాజమాన్యం నుంచి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ కాగా, మంగళవారం ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా డిపెండెంట్స్‌కు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వీరికి ఆర్జీ 1 ఏరియాలోని పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. యువ ఉద్యోగుల చేతుల్లోనే సింగరేణి భవిష్యత్ ఉందని, పనియే ప్రత్యేక దైవంగా భావించి విధులకు హాజరు కావాలని, ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సిఎంఒఎఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్‌మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, జిఎ ఆఫీస్ ప్రతినిధి రాజు, సంతోష్, ఇతర అధికారులు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని పెద్దపల్లి జిల్లా గ్రంధాల సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ప్రజా పాలన గ్రామ, వార్డు సభలలో భాగంగా మంగళవారం మార్కండేయ కాలనీ, గాంధీనగర్ కాలనీలలో జరిగిన సభలో మాట్లాడుతూ రేషన్ కార్డులు లేనివారు నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర పేర్లు కుటుంబ సభ్యులు సైతం నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఎండలో పేర్లు రానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాంటి అవినీతికి తావు లేకుండా అధికారులు పర్యవేక్షణలో, ఇందిరమ్మ కమిటీ పర్యవేక్షణలో ఎంపిక జరుగుతుందని ఎవరు కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానంటే నమ్మి మోసపోయి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు ఆధ్వర్యంలో పెద్దపెల్లి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్ లు చింతల సునీత, అనుమాల అరుణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుల పోశం, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అంతటి లక్ష్మణ్, మేర్గు జ్యోతి , సముద్రాల విష్ణు, కిరణ్, గోరె, చిలుక దేవమ్మ, అధికారులు తిరుపతమ్మ, అరుణ్, వనజ, తదితరులు పాల్గొన్నారు.

# పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పోతనకాలనీ కమ్యూనిటీ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. పోతనకాలనీలో గతంలో టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న సమయంలో ప్రతిపాదన మేరకు నూతనంగా నిర్మిస్తున్నట్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి కావస్తున్న దశలో యూనియన్ బృందం నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. మిగిలిన పనులను పూర్తి చేసి వచ్చే నెల నుంచి మంచి ముహూర్తాలు ఉన్నందున కార్మిక కుటుంబాలు శుభ కార్యాలు జరుపుకోవడానికి అందుబాటులోకి తేవాలని యాజమాన్యాన్ని ఐలి శ్రీనివాస్ కోరారు. అదేవిధంగా అదనంగా ఆరు గెస్ట్ బెడ్ రూమ్స్, టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు



ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ బేతి చంద్రయ్య, నాయకులు నరేష్ తదితరులున్నారు.

## ఓసిపి 1ను సందర్శించిన డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను డైరెక్టర్ ఈఅండ్ఎం అండ్ ఓపి డి.సత్యనారాయణ రావు మంగళవారం సందర్శించారు. ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు, ఓసిపి 1 పిఓ జె.రాజశేఖర్ ఈ సందర్భంగా డైరెక్టర్‌కు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించి, ఆహ్వానించారు. అనంతరం ఓసిపి 1 వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్ట్ సందర్శించారు. కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్‌మైన్, ఓసిపి 1 ఎక్స్పాన్షన్ కొరకు ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఆర్జీ ఓసిపి 1 ప్రొడక్షన్ స్థితిగతులను, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తీసుకోవాల్సిన చర్యలు, యంత్రాల వినియోగం, వాటి పని తీరు మొదలగు అంశాలపై చర్చించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.శేఖర్ బాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, డిజిఎం ఈఅండ్ఎం సిహెచ్‌పి కాశీవిశ్వేశ్వర్ రావు, ఇన్‌ఛార్జి మేనేజర్ పి.శ్రీనివాస రావు, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి తదితరులున్నారు.

## క్వార్టర్ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఎఎల్‌పి, ఓసిపి 2, ఆర్జీ 3 జిఎం ఆఫీస్ ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు స్థానిక సిఇఆర్ క్లబ్‌లో ఎస్ఓటుజిఎం ఎం.రాముడు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో 969 క్వార్టర్స్‌కు గాను 136 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, ఇందులో 56 మంది హాజరై, 44 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ క్వార్టర్ కౌన్సెలింగ్‌లో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికారి ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## అపహరణకు గురైన గ్రామపంచాయతీ ట్రాక్టర్ హైడ్రాలిక్ రాడ్డు

ప్రభాతవార్త ఎలిగేడు :

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ యొక్క హైడ్రాలిక్ రాడ్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గ్రామ కార్యదర్శి శిరీష తెలిపారు హైడ్రాలిక్ రాడ్ విలువ 4వేల వరకు ఉంటుందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తాన్నారు

## విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ వినోభానగర్‌కు చెందిన నిరుపేద ముస్లిం యువతి నజీన్ వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మంగళవారం కో ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను జాహిద్ పాషా, ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ, డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సహాయం అందించిన విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోయిల రవి, పొలాడి శ్రీనివాసరావు, హస్సన్, మునవర్, వంశీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ షఫీ ఖాన్, మొయిన్, షారూఖ్, రాజ్ మొహమ్మద్ తదితరులున్నారు.

## డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగారావు

గోదావరిఖని, ప్రభాతవార్త.



వాహనాలు నడిపే సమయంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగా రావు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం గోదావరిఖనిలో టాటా ఏస్, టాటా మ్యాజిక్ డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగా రావు మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడకుండా కాపాడటంలో డ్రైవర్లే కీలకమని, వారు బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. వాహనాలను అతి వేగంగా నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తూచా తప్పకుండా పాటించాలని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు టాటా మ్యాజిక్ వాహనాలతో ర్యాలీనిర్వహించారు. పెద్దపల్లి కళాకారుల సాంస్కృతిక బృందం దయానర్సింగ్ ఆధ్వర్యంలో పాటలు పాడించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ తదితరులున్నారు.

## రజక సంఘం కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల రజక సంఘం కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేయాలని పూసాల రజక సంఘం కమిటీ అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం



వంశీకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఖాళీ స్థలంలో దోబీ ఘాట్, బోర్ వేలు, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించి సహకరించాలని ఎంపీకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నీరటి శంకర్, సాంబమూర్తి, పూసాల రాజేశం తదితరులు ఉన్నారు.

## పిఓడబ్ల్యూ రాష్ట్ర ఐక్యత సభ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 24న మంచిర్యాల జిల్లాలో జరిగే ప్రగతి శీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర ఐక్యత సభను విజయవంతం చేయాలని గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు డి.బుచ్చమ్మ నాయకురాళ్లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఓడబ్ల్యూ అర్ధ శతాబ్ద ఉత్సవాల సందర్భంగానే భావ సారూప్యత కలిగిన మహిళా సంస్థలన్ని ఒకతాటి మీదకు రావాలని అభిప్రాయం బలంగా వ్యక్తం అయిందని, ఆ స్ఫూర్తితోనే ఈ నెల 24న మంచిర్యాల పట్టణంలో రెండు రాష్ట్ర కమిటీలుగా ఉన్న ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఒకటిగా ఐక్యత కాబోతున్నాయని, ఈ సందర్భంగా మంచిర్యాలలో మహిళా ప్రదర్శన, ఐక్యత సభ ఉంటుందని, మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు ఈ.మంగ, నాయకురాళ్లు బండ పద్మ, కుందారపు శారద, పి.సమ్మక్క, రాధక్క తదితరులున్నారు.

# అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి, రామడుగు ప్రభాతవార్త





అర్హులైన లబ్దిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం,రామడుగు మండలం మోతే గ్రామాల్లో, నిర్వహించిన గ్రామ,సభలకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తు లను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లాగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు ప్రత్యేక అధికారి ఏఈఓలు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు ..

ప్రజా పాలనలో అందరికీ న్యాయం ..

కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు వెన్నంటి ఉంటుందన్నారు ప్రతిపక్షాల మాటలను నమ్మి ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు సిలిండర్ 200 యూనిట్ల వరకు నివాసగృహాలకుఉచిత ఉచిత విద్యుత్తు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు అలాగే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అన్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు గత పాలనలో అవినీతి రాజ్యమేలిందని ఎస్సై సిఐ తహసిల్దార్ఎంపీడీవో మండల స్థాయిఅధికారుల బదిలీలలో తీవ్ర స్థాయిలో అవినీతి చోటు చేసుకుందని అన్నారు నేడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి నేటి వరకు ఎక్కడ కూడా బదిలీలలో అవినీతి జరగలేదని పారదర్శక పాలన కొనసాగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో గ్రామసభలను నిర్వహించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులను నివాస గృహాలను గృహ నిర్మాణానికి నిధులను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తారని అన్నారు అందరికీ పథకాలు అందాలనే లక్ష్యంతోనే పట్టణాలలో వార్డు సభలు గ్రామాలలో గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు ప్రతిపక్షాలకు ప్రజలు బుద్ధి చెప్పిన వారి పద్ధతి మారడం లేదని రానున్న స్థానిక సంస్థలలో వారికి డిపాజిట్ కూడా దక్కదని అన్నారు మండలంలోని ప్రజలందరూ గ్రామసభలను వినియోగించుకొని తమ దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు

# నవోదయలో జాతీయ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

పాల్గొన్న రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు పడాల రాహుల్

చొప్పదండి ప్రభాతవార్త



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో చొప్పదండిలోని నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ముఖ్య అతిథి గా తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సు లు ఎర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయి, ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్టగలుగుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుంది అన్నారు. ఆర్టీఏనియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతా యుతంగా వ్యవరించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన విద్యార్థిని విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ మంగతాయారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డి టి ఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎం.వి.ఐలవి కుమార్ , ఏ ఎం వివిహరిత, రిటైర్డ్ డి టి ఓ,జైపాల్ ( ట్రైనింగ్ ) ఆర్టీవో అధికారులు, వాహనదారులు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కౌన్సిలర్లు కొట్టె అశోక్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ పలువురునేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో క్రాఫ్ట్ మేళా

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రాఫ్ట్ మేళాను నిర్వహించారు ఈ మేరకు మంగళవారం పాఠశాలలో లో కాస్ట్ లో కాస్ట్ వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులను విద్యార్థులతో తయారు చేయించి ప్రదర్శించారు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు ఉపాధ్యాయుల సహకారంతో మేళ నిర్వహించారు సందర్శించుటకు గ్రామస్తులు మహిళా గ్రూపు సభ్యులు విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు మానవులు నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులన్నింటినీ విద్యార్థులు తమ ఆలోచనలతో లో కాస్ట్ లో కాస్ట్ మెటీరియల్ తయారు చేయడమైనది ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి మాధవరవు శారద సముద్రాల అంజయ్య సంఘం పట్ల సురేందర్ బండపల్లి మల్లికార్జున్ రంషి యేంంద్ర వని ఇందిరా మేడం ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఇన్స్పెక్టర్ మొబలైజర్ ముద్దసాని రేఖ మహిళా గ్రూపు సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దు

మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ



**చొప్పదండి ప్రభాతవార్త** సంక్షేమ పథకాలలో అర్హులైన వారు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు ఈ మేరకు పట్టణంలోని ఒకటో వార్డులో వార్డ కౌన్సిలర్ కొట్టె అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన లో భాగంగా నిర్వహించినవార్డు సభలో వారు పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు లిస్టులో లేని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సంక్షేమ పథకాలను అందజేస్తారని తెలిపారు ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డులలో వార్డు సభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు

## 30 క్వింటాళ్ల పత్తి దగ్ధం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండ పట్టణానికి చెందిన ఒక రైతు ఇంట్లో విద్యుత్ ప్రమాదం సంభవించడంతో పత్తి దగ్దమైంది పట్టణానికి చెందిన బండారి బీరయ్య రైతు తన వద్ద ఉన్న 30 క్వింటాళ్ల పత్తి మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం సంభవించి నిప్పురవ్వలు రావడంతో 30 క్వింటాళ్ల పత్తిదగ్దం అయింది అహర్నిశలు శ్రమపడి పండించిన పత్తి కాలిపోవడంతో ఆ రైతు కుటుంబం కన్నీరు మున్నేరుగా రోదించారు మండల తాసిల్దార్ పి నవీన్ కుమార్ కు తమ గోడును వెళ్ళబోసుకున్నారు రైతును ఆదుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది..

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరిమహేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరికీ సంక్షేపతకాలు తప్పకుండా అందుతాయని అన్నారు జాబితాలో పేర్లు రానీ అర్హులు ఉంటే మళ్లీ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు సంక్షేమ పథకాలు కూడా అర్హులైన వారికి తప్పకుండా అందుతాయన్నారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ మండల ప్రత్యేక అధికారి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ జిల్లా నాయకులు గంగయ్య గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికంత అశోక్, మల్లారపు ప్రశాంత్**
**- సిపిఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు ముక్తికంత అశోక్, మల్లారపు ప్రశాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు ఈ మహాసభలు జరుగనున్నాయని, ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థి యువజనులు, సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. ఈ మహాసభలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, విజయ రాఘవన్‌తోపాటు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. వేములవాడ నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నగేష్, సాయి భరత్, శివ, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులున్నారు.



# సమయ పాలన పాటించని అధికారులు

**- రసాభాసగా గ్రామ సభలు**
**- అధికారుల తీరుపై ఆగ్రహం**

కొనరావుపేట, ప్రభాతవార్త.

మండలంలోని గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలు రసా భాసగా మారాయి. పలు గ్రామాల్లో అధికారులే సమయ పాలన పాటించకపోవడంతో, మరికొన్ని గ్రామాలకు అసలే హాజరు కాకపోవడంతో హాజరైన గ్రామాల్లో ప్రజల నుంచి నిరసన వెల్లువె త్తాయి. మండలంలోని మర్తనపేట, జైసేవాలాల్ ఊరు తండా, కొనరావుపేట, మంగళ్లపల్లి, సుద్దాలా, జై సేవాలాల్ బూక్యారెడ్డి తండా, వట్టిమల్ల, అజ్మీరా తండా గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. కొనరావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో 184 ఎకరాలు సాగుకు యోగ్యం కానీ భూములకు గతంలో రైతు బంధు అందించినట్లు గుర్తించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భూములు లేని వారిని విస్మరించడంతో గ్రామస్తులు ఆందోళన చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకుల పేర్లే రావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. జై సేవాలాల్ ఊరు తండాలో మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభం కావాల్సి ఉండగా, 1:20గంటల వరకు అధికారులు, ప్రజలు రాకపోవడంతో వేదిక బోసిపోయింది. మర్తనపేటలో ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయని గ్రామస్తులు, అధికారులను ప్రశ్నించారు. రైతు భరోసా రాలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. సుద్దాల, మంగళ్లపల్లి గ్రామాలలో జరిగిన గ్రామ సభలకు ఆర్డీఓ, అధికారులు హాజరు కాలేదు. ఈ సమావేశాల్లో తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎపిఓ శ్రీనివాస్, ఆర్ఓలు రాజశేఖర్, రజనీ, ఎఓ సందీప్, క్లస్టర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.








# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి హై స్కూల్ విద్యార్థుల కు రూరల్ ఎస్సై మారుతి ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలి అనే ఉద్దేశ్యం తో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దని వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ మండల ఎం ఈ వో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# గోరుముద్ద కార్యక్రమానికి చేయూత

చందుర్తి జనవరి 21 ప్రభాతవార్త



చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ రూపాయలు 10,000 మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు, విద్యార్థుల పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని రెండు మాసాల పాటు ప్రత్యేక తరగతులు జరుగుతున్న నేపథ్యంలో గోరుముద్ద కార్యక్రమానికి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం గౌడ్, దారం రామచంద్రం, పులి నారాయణ, లింగంపల్లి అజయ్, పొంచెట్టి మధు, ఒగరంటి విజయ్ ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్నాహక సభను విజయవంతం చేయండి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ నెల 24న కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో జరిగే సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా ఈ సభ జరుగుతుందని, పార్టీలకు అతీతంగా మాదిగ జాతి సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిమ్మపల్లి గ్రామ అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ, ఉపాధ్యక్షులు మల్యాల వంశీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రె సుధాకర్, దప్పుల భాస్కర్, మల్యాల మధుకర్, స్వామి, శాంతి, కార్తీక్, తిక్కల శేఖర్, అక్కనపల్లి శేఖర్, కుమ్మరి వేణు, కడకుంట్ల దీపక్, దప్పుల దినకర్, దప్పుల సంతోష్ తదితరులున్నారు.

# చందుర్తి మండలం లో ఇందిరమ్మ గ్రామసభలు

చందుర్తి జనవరి 21 ప్రభాత వార్త :

చందుర్తి మండలం లో మర్రిగడ్డ, రామన్నపేట, మూడపల్లి, సనుగుల, దేవుని తండా, ఎన్గల్, అనంత పల్లె గ్రామాల్లో మంగళవారం ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తుండగా ఇందులో భాగంగా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, ఇందిరాగాంధీ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు గ్రామసభలను నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి గ్రామ సభలను పరివేక్షించారు, ఈ గ్రామసభలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్ అన్ని గ్రామాల పంచాయతీ అధికారులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రామసభలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలు మండలంలో ప్రారంభమైయ్యాయి. మంగళవారం రుద్రంగి మండలం గైదిగుట్టతండా, వీరునితండా గ్రామ పంచాయతీల్లో తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్కార్డులు నాలుగు పథకాలకు ప్రజలకు వివరించి దరఖాస్తులను స్వీకరించారు. రుద్రంగి మండలం గైదిగుట్టతండా గ్రామంలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జారీ లిస్టులో పేరు లేదని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో కూడా ఇండ్లు ఉన్నవాళ్లనే ఎంపిక చేశారని పలువురు గ్రామస్తులు వాపోయారు. పూర్తి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయభరోసా, కొత్త రేషన్కార్డులు ఇస్తామని ఎంపిడీఓ నటరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, ఎఓ ప్రియదర్శి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# బ్రతికుండగానే చంపేశారు

**-రేషన్ కార్డు నుంచి పేరు తొలగించడంతో వృద్ధురాలి ఆవేదన**

చందుర్తి,జనవరి 21: ప్రభాతవార్త:



అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ వృద్ధురాలిని బ్రతికుండగానే చంపేసింది. చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన వట్టిమల్ల సత్యవ్వకు గత కొన్నేళ్లుగా రేషన్ బియ్యం రావడం లేదు. మంగళవారం ప్రజా పాలన( ఇందిరమ్మ) గ్రామసభ లో భాగంగా గ్రామానికి విచ్చేసిన అధికారులకు తన సమస్యను వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. గత ఐదు సంవత్సరాల క్రితం తన భర్త లస్మయ్య మరణించారని, అధికారులు రేషన్ కార్డులో తన భర్తకు బదులు తానే మరణించినట్లు నమోదు చేయడంతో రేషన్ సరుకులు రావడం లేదని బోరున విలపించింది.తన భర్త పేరును తొలగించి తనకు రేషన్ సరుకులు వచ్చేలా చూడాలని అధికారులతో వాపోయింది, అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సమస్య ఉత్పన్నమైంది.

# అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షులుగా శంకర్

చందుర్తి జనవరి 21 ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షులుగా మహంకాళి శంకర్ ఎన్నికయ్యారు, మంగళవారం సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా శంకర్, ఉపాధ్యక్షులుగా కుమ్మరి దయాకర్, కోశాధికారిగా కుమ్మరి అనిల్ కార్యవర్గ సభ్యులుగా మల్యాల నర్సయ్య, మహంకాళి లచ్చయ్య, గసికంటి శశి, కుమ్మరి రాములు, లింగంపల్లి మల్లేశంఎన్నికయ్యారు,వీరిని సంఘ సభ్యులు సన్మానించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ న్నారు. మంగళవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 11,12,13వ వార్డు లో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతు న్నామ న్నారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100శాతం అందుతాయని,ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కమిషనర్ మనోహర్ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా మంథని మున్సిపలో కూడా కార్యాలయంలో సేవా కేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ సురేష్ డిప్యూటీ తాసిల్దార్ గిరి వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య తో పాటు కౌన్సిలర్లు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మంథని వార్త



## తప్పిన పెను ప్రమాదం

మంథని ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో పెట్రోల్ స్కూటీ మోపెడ్ కు మంటలు అంటుకొని పాక్షికంగా దగ్ధం అయింది. 8 ఇంక్లైన్ కాలనీ నుంచి మంథనికి ఇద్దరు వృద్ధ దంపతులు వస్తుండగా స్కూటీ వెనుక భాగంలో కాయలు కాలిపోయి పగలు వ్యాపించాయి. వారి వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులు వెంటనే వారిని ఆపి ప్రమాదం నుండి తప్పించారు. స్కూటీ మంటలను పాక్షికంగా కాలిపోయింది. స్థానిక హెచ్ పి పెట్రోల్ బంకు ఎదురుగా ఈ సంఘటన జరగడంతో వెంటనే అక్కడ ఉన్న ఉద్యోగులు మంటలను ఆర్పీ వేశారు. దారి మధ్యలో జరిగితే పెను ప్రమాదం సంభవించి ఉండేదని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

రామగిరి ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో మంగళ వారం జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము, అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో



ఎస్వోటుజియం జి.రఘు పతి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం ఎ , ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, సి.హెచ్.వెంకట రమణ, ఐఈ డీజీయం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి. సత్య నారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎక్లాస్పూర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురుజి జిల్లా విద్యాధికారి మాధవి తో కలిసి సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు .. శ్రీ సీతారామ సేవా సదన్ మంథని సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎగ్లాస్పూర్ లో సైన్స్ ల్యాబ్ కొరకు సీతారామ సేవా సదన్ మంథని వారు రూ.2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాధికారి డి మాధవి పాల్గొని మాట్లాడుతూ, గవర్నమెంట్ పాఠశాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, గవర్నమెంట్ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు గొప్ప గొప్ప వాళ్ళు అయినారని తెలియజేస్తూ మరి అందరు కూడా సేవాసదన్ వారు చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సృజనాత్మకతను పెంపొందించుకుంటూ పిల్లల్లో దాగి ఉన్నటువంటి అభిరుచులను ఆచరణాత్మకంగా ఉపయోగిస్తూ, అనుభవాల ద్వారా నేర్చుకోవాలని తెలియజేశారు.ముఖ్యఅతిథి నారాయణ గురుజి మాట్లాడుతూ విద్యార్థులందరూ, పాజిటివ్ దృక్పథంతో చదివి మంచి స్థానంలో ఉండి ప్రజలకు సేవ చేసి మంచి కీర్తిని గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జ్యోతి సీతారామ సేవా సదన్ ఉపాధ్యక్షులు హరీష్ సీతారామ శివ సదన్ కార్యదర్శులు దుద్దుల్ల గణపతి , మండల విద్యాధికారి లక్ష్మీ జిల్లా సైన్స్ అధికారి రవినంద ఏఏ పిసిచైర్మన్ స్వరూప స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సురేష్ బోనాల రవీందర్ సీతారామ సేవా సదన్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఎక్లాస్పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడానికి సహకారం అందించిన సీతారామ సేవా సదన్ దేవస్థానం గట్టు నారాయణ గురూజీ కీ మాజీ ఎంపీటీసీలు శీలం జనార్దన్ రెడ్డి, పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓసిపి2 గనిని సందర్శించిన డైరెక్టర్

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిని మంగళవారం డైరెక్టర్ (ఇ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు సందర్శించారు. ముందుగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా యంత్రాల వినియోగంతో పాటు రూపొందించిన ఇతర ప్రణాళికలు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి,జనవరి 21: ప్రభాతవార్త :

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ, అంజయ్య అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మీకోసం పోలీస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదం, గంజాయి, అక్రమ మద్యం, రోడ్డు ప్రమాదాలు గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. 18సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు వాహనం నడిపితే శిక్షలు తప్పవన్నారు. యువకులకు, గ్రామస్థులకు చట్టాల్లో విధివిధానాలను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఫైనాన్స్ మెనేజర్‌కు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని జిఎం కార్యాలయంలో డిప్యూటీ ఫైనాన్స్ మెనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కొలిపాక సరిత శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గజమాల వేసి, శాలువా కప్పి, మెమోంటోను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ అధ్యక్షులు నలమాచు ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు, అనంతుల హేమలత, సంకిస వేదావతి, తాటిపల్లి దీపిక తదితరులున్నారు.

## సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:




మంథని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరగనున్నాయి. మొదటిరోజు బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని మహాసభలకు సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బృందాకార, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. ఈ రాష్ట్రానికి ఈ మహాసభలు దశ దిశ నిర్దేశం చేయనున్నాయని అని అన్నారు.రాష్ట్రంలో కార్మికులు, కష్టజీవులు, రైతులు, విద్యార్థులు, యువకులు, ఇంకా అన్ని రంగాల ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. మంథని నియోజకవర్గము నుండి అధిక మొత్తంలో ప్రజలు తరలి వెళ్లాలని అందరూ మహాసభలకు హార్దిక ఆర్థిక సహాయం అందించి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్, సురేష్, ఇరుగురాళ్ల ప్రసాద్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్100పై అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే వెంటనే డయల్100కు కాల్ చేయాలన్నారు. మంగళవారం రాత్రి గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, మీ పిల్లల నేరం చేశారని చెప్పి మోసం కాల్స్ చేస్తారని. వాటిని నమ్మి మోసపోవద్దని సూచించారు .మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ లతోపాటు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త:



రైతులు తమ పంటను సాగు చేసుకునే విషయంలో సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో గోదావరి ఒడ్డున గల లిఫ్ట్ ను స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ రైతులతో మాట్లాడి లిఫ్ట్ కు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసు కున్నారు. విద్యుత్ సరఫరాకు సంబం ధించి తరచుగా ట్రిప్ అవడంతో మోటర్లు ఆగిపోతున్నాయని దాంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దాంతో జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య గురించి వివరిస్తూ, పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే లిఫ్ట్ కు సంబంధించి నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# జాతీయస్థాయి క్రీడాకారులను అభినందించి ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్

ధర్మారం ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు జాతీయ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం రోజున ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాఠశాలను సందర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన టీ. మనోజ్ఞ ఫుట్ బాల్ క్రీడలో జమ్ము కాశ్మీర్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగిందని, బి. సింధు ప్రియా వాలీబాల్ క్రీడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరిగిన జాతీయ స్థాయిలో పాల్గొనడం జరిగిందని, భీ. వైష్ణవి సాఫ్ట్ బాల్ ఎస్జీఎఫ్ అండర్ 19 మహారాష్ట్ర ఔరంగాబాద్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంనడం జరుగుతుందని అదేవిధంగా ఓ. సౌజ్ఞ శ్రీ గుజరాత్ రాష్ట్రంలో జరిగిన జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరిగిందని, ఏ రంజిత్ కుమార్ బీహార్ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్లో పోటీల్లో పాల్గొనడం జరిగిందని, బి. అశ్రిత గుజరాత్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరిగిందని ఇంకా పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరిని అభినందిస్తు, సుమారుగా 30 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో, ఆరుగురు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందనీ, వారికి శిక్షణ ఇచ్చిన వారి పి ఈ టి లను, స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను అభినందిస్తు, ఈ సందర్భంగా 24 నుంచి 27 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి అండర్ 19ఎస్జీఎఫ్ పోటీల్లో పాల్గొననున్న బి. వైష్ణవికి ప్రయాణ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా పాఠశాలకు



సంబంధించిన కంప్యూటర్ ల్యాబ్ కోసము నా ఒక నెల జీతాన్ని చెక్కు రూపంలో ప్రిన్సిపాల్ కి అందజేస్తామని, అదే విధంగా పాఠశాలకు క్రీడా ప్రాంగణాన్ని, పాఠశాల ఆవరణలో జిమ్ము, ఏర్పాటు చేసి, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ , ఉపాధ్యాయునీ , ఉపాధ్యాయులు , వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య మేకల సంజీవరావు, తల్లిదండ్రులు , విద్యార్థులు మరియు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయ మిత్రునికి ఆర్థిక చేయూత

ఎండపల్లి ప్రభాత వార్త:



బతుకుదెరువు కోసమని విదేశానికి వలసపోయి దురాదృష్టవశత్తు ఇటీవల దుబాయ్ లో మరణించిన ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల నగేష్ (32)అనే యువకుడి , తోటి దుబాయ్ మిత్రులు ఉప్పులేటి రమేష్, మల్యాల మణిరత్నం, మాసం నరేష్, ప్రవీణ్, అనిల్, మహేందర్, సాగర్, అయూబ్, శ్రీనివాస్, సాయి కుమార్, ప్రశాంత్ లు తలో చెయివేసి రూపాయలు 24 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు దుబాయ్ నుంచి పంపించారు. ఇట్టి ఆర్థిక సాయాన్ని వారి తరుపున బచ్చులస్వామి, చెన్న శ్రీనివాస్, సుమన్, శైలేందర్, బొత్తస్వామి తదితరులు వారి కుటుంబానికి సోమవారం రోజున వారి నివాసంలో అందజేశారు. కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి ఆర్థికసాయం రూపంలో ప్రగాఢ సానుభూతి తెలిపిన మిత్రబృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ మంత్రివర్యులు సత్కరించిన అగ్రికల్చర్ యూనివర్సిటీ వాయిస్ ఛాన్సలర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ లో నీ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో మంగళ వారం నాడు మాజీ మంత్రివర్యులు జి. రాజేశం గౌడ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య శాలువాతో సత్కరించి వారికి చెట్టు మొక్కని ఇవ్వడం జరిగింది

# ఆశాలకు ఫిక్సిడ్ వేతనం అమలు చేయాలి

## -సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సిరిసిల్ల కాలేజీ గ్రౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఆశా వర్కర్ల మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల గార్లు మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18,000/లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించి , ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్ , గురజాల శ్రీధర్ , గుండు రమేష్ , సబ్బని చంద్రకాంత్ , ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భారతి , జయశీల , కస్తూరి , గాయత్రి , చంద్రకళ , లత , లావణ్య , భూలక్ష్మి , వరలక్ష్మి , రేణుక జిల్లాలోని 300 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరశురాములు

తంగళ్ళపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరుశు రాములు మాట్లాడుతూ పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ వరమని అన్నారు. ఈ చెక్కుల మంజూరు కు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్దారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్కపెల్లి శ్రీనివాస్, కల్లెం శ్రీను, మంద రమేష్, బా లమల్లు, వెంకన్న, దేవయ్య, తిరుపతిరెడ్డి, రాజు లు తదితరులు పాల్గొన్నారు..



# ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్, గౌడ సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ గౌడ్, బుర్ర మల్లేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర భూమయ్యగౌడ్, నాయకులు రామారావు, నక్క గంగారం, నవీన్, మారంపల్లి అర్జున్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ఏర్పాటుకు ప్రభుత్వ విప్ కు వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ మల్లన్న పేట గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. వెంగలాపూర్, శంకర్ రావు పేట్, ఇస్రాజ్ పల్లి, రాపల్లి, నందిపల్లి, ఇబ్రహీంనగర్, బి. బి. రాజ్ పల్లి గ్రామాల రైతులకు మల్లన్న పేట గ్రామం అందుబాటులో ఉంటుందని సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మల్లన్న పేటలో సహకార సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, మాజి ఉప సర్పంచ్ బేర కిషోర్, గ్రామస్తులు దుర్గ చంద్రయ్య, లంబ లస్మయ్య, కళ్లెం బాలింగు, లక్కం మల్లయ్య, కొడుకల గంగరాజాం, కళ్లెం రాజన్న, మద్దెల గోవర్ధన్ పాల్గొన్నారు.

# ముగిసిన రేణుక ఎల్లమ్మ పట్నాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లోని రాపల్లి లో గత ఐదు రోజులుగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు మంగళవారంతో ముగిశాయి. ఎల్లమ్మ తల్లి పట్నాలలో భాగంగా మంగళవారం చివరి రోజున ఉదయం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో మహిళలు బోనాలతో ఊరగింపుగా బైండ్ల పూజారుల, పోతరాజుల విన్యాసాలతో డప్పు చప్పుల్ల మధ్య ఆలయం వద్దకు తరలి వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి పట్నం వేసిన అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఎల్లమ్మ తల్లి వివాహ మహోత్సవం నిర్వహించిన తరువాత అమ్మవారికి మేక పోతులు బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు తదనంతరం గ్రామ దేవతలకు మేక పోతులను బలి ఇచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శంకరయ్య, బుర్ర మల్లేశం, బుర్ర రాజయ్య, కొల తిరుపతి, కొల వెంకటేష్, బుర్ర గంగారం, గౌడ సంఘం సభ్యులు, మహిళలు, యువతీ, యువకులు , గ్రామస్తులు పాల్గొన్నారు

# పెద్దపల్లి ఎంపీకి ప్రధాన సమస్యలపై విన్నవించిన మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంకు మంగళవారం మార్నింగ్ వాక్కు వచ్చిన సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ కలిసి పలు ప్రధాన సమస్యలపై విన్నవించారు. ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయాన్ని గోదావరిఖనిలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని, విద్యార్థినీ, విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దేందుకు జవహార్ లాల్ నవోదయ విద్యాలయం (జెఎన్వి)ని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని 22వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని అన్నారు. ఇప్పటికే ఆడ తల్లులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందని, 200 వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలనలో మీరు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజలను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ, వార్డు సభల్లో నూతనంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నెల 26వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో లాగా నాలుగు గోడల మధ్య ఉండే ఎంపిక ప్రక్రియ కాదని, ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. వేములవాడ పట్టణంలో మురుగు నీరు గుడి చెరువు, మూల వాగులో కలవకుండా 9 కోట్లతో ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ నెల 26 నుంచి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డులో పేరు లేని వారు ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలో తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. మన ప్రాంతంలో అదనంగా మరో 4696 ఇళ్లను మంజూరి చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయయోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల వరకు రెండు విడతలుగ అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. జనవరి 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, జనవరి 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి, ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, తహశీల్దార్ మహేష్, పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులున్నారు.

# నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఇందిరా మహిళా శక్తి చీరల కోసం 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్
- ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 500 కోట్ల బకాయిలు విడుదల
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**



సిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్వయం సహాయ క సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొక్కరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 30 వ తేది లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని ఆకాంక్షించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల కి 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్స్ ఆర్డర్ ఇవ్వామని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న వివిధ శాఖలకు సంబంధించి 500 కోట్ల బకాయిలు విడుదల చేశామని తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించింది బకాయిలు కూడా చెల్లించకుండా చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు.

# అర్హుల గుర్తింపు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**తంగళ్ళపల్లి,జనవరి 21,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు,రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు పకడ్బందీగా నిర్వహిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో గ్రామ,వార్డ్ సభలకు ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డ్ ల్లో మంగళవారం పథకాల కోసం సభలు నిర్వహించారు. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేటలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పరిశీలించారు.అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం జిల్లాలోని ఆయా గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డ్ ల్లో అర్హుల గుర్తింపు సభలు నిర్వహిస్తున్నామని వివరించారు.అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు కు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని, ఎంపిక పారదర్శకంగా చేపడుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదయం 9 గంటలకు మొదలు.. జిల్లాలోని రుద్రంగి, బోయినపల్లి, చందుర్తి,



కోనరావుపేట, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట తదితర మండలాల్లో 75 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 4, 5, 6, 8, 9, 16, 17, 18, 19, 28 వార్డ్ ల్లో, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 1, 2, 8, 12, 18, 21, 22, 25 వార్డ్ ల్లో మొదటిరోజు గ్రామ, వార్డ్ సభలు నిర్వహించారు. ఉదయం 9.00 గంటల నుంచి 12.00 గంట వరకు అలాగే మధ్యాహ్నం 01.00 గంటల నుంచి 04.00 గంటల దాకా సభలు చేపట్టారు..

# నేడు జగిత్యాల జిల్లాకు ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా లో గ్రామ సభకు బుధవారం భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నవారు. ధరంపూర్ నియోజకవర్గంలోని జైన గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే గ్రామ సభకు జగిత్యాల జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లు హాజరుకానున్నారు



# తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ ముందుంది

**- తెలంగాణ లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం**

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:



తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర మొదటి స్థానంలో ఉందని తెలంగాణలో పెట్టుబడి పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీ ఆగ్రో ప్రాసెసింగ్, తో పాటు స్కిల్ డెవలప్మెంట్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఎకనామి లక్ష్యసాధనలో ఉండగా దానిలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా భాగస్వామ్యం కావాలన్నది తెలంగాణ ముఖ్యమంత్రి ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దావోస్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంతి సింగ్, కేరళ రాష్ట్ర మంత్రి రాజీవ్ తో పాటు పలువురు పారిశ్రామిక విధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గాంధీనగర్ లో 18 కోట్ల తో నాలుగు వరుసల బ్లాక్ స్పాట్ రోడ్డు ఏర్పాటు చాలా సంతృప్తినిచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..జగిత్యాల పట్టణం లో ప్రతి వార్డు లో 2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.ఒక్కో వార్డు కు 100 పైగా బీద మధ్యతరగతి ప్రజలకు డబల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు అయ్యాయి.ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు తో నాన్యమైన విద్య,వసతి సౌకర్యాలు.మామిడి రైతులకు అనువుగా మార్కెట్ నిర్మాణం..వార్డు సభలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి హయంలో ప్రజా పాలన లో ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తా...వార్డు సభలను ప్రజలు ఉపయోగించుకొని ,సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని,సమస్యలు ఉంటే అధికారులు లేదా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు మంజూరు చేస్తాం.వ్యవసాయ అనుబంధమైన భూమిపై రైతు భరోసా కల్పిస్తాం.వార్డు సభకు రాని వారు జగిత్యాల పురపాలక కార్యాలయం లో ప్రజా పాలన ప్రత్యేక డెస్క్ లో దరఖాస్తులు ఇవ్వాలి అన్నారు.ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు, ఆరోపణల విషయం లో ప్రజలు,ప్రజా ప్రతినిధులు అప్రమత్తం గా ఉండాలి.

# మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్

**రుద్రంగి ప్రభాత వార్త:**

రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగిలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రుద్రంగి మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించనుండగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి. పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుల సంఘాల పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్డీఓ రాజేశ్వర్,ఎస్సీ శేషాద్రిరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులతో పాటు నాయకులు పాల్గొన్నారు.